


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 21-12-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 80 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# విశాఖలో వైయస్ఆర్ క్రికెట్ పండగ

- సమస్యలను ఎదుర్కొనేందుకు యువతలో ఆత్మస్థైర్యం, కృషి, పట్టుదల కావాలి
- 8500 మంది క్రీడాకారులు ఒకే వేదికపై కూర్చునేందుకు ఏర్పాట్లు
- ప్రతి ఒక్కరూ కోవిడ్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకున్నాం
- అంతర్జాతీయ ప్రమాణాలతో సాంకేతికతను ఉపయోగించి టోర్నీ నిర్వహణ




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జీవితంలో రాణించేందుకు, సమస్యలను ఎదుర్కొనే యువతలో ఆత్మ స్థైర్యం, కృషి పట్టుదల కావాలని, విశాఖ యువతలో ఇవి పెంపొందిచేందుకు వైఎస్ ఆర్ కప్ ఎంతగానో దోహదపడుతుందని ఆంధ్ర యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం ఏయు ప్లాటినం జూబ్లీ గెస్ట్ హౌస్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వైఎస్ కప్ మెగా క్రికెట్ టోర్నీ విశిష్టతను వివరించారు. వై.ఎస్.ఆర్.కప్ టోర్నీ ప్రపంచంలో అతిపెద్ద క్రికెట్ టోర్నమెంటుగా గుర్తింపు తెచ్చుకుంటుందని అన్నారు. క్రీడాకారులకు ఈ టోర్నీ వ్యక్తిత్వ వికాశ ప్రాక్టికల్ తరగతులుగా ఉపయోగపడుతుందని అన్నారు. గెలుపుఓటములు క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని, తమని తాము మెరుగుపరుచుకునేందుకు నిరంతరం శ్రమించాలని అన్నారు. మంగళవారం నాడు జరగనున్న ప్రారంభోత్సవానికి ఒలింపిక్ తరహాలో ఏర్పాటుచేసినట్లు వివరించారు.8 నియోజక వర్గాల పరిధిలోని 98 వార్డుల నుండి పాల్గొంటున్న 490

తరువాయి 2లో..

## ప్రపంచ యువతకు సిఎం జగన్ ఆదర్శం : కేకే రాజు



అంతకు ముందు ఉత్తర నియోజక వర్గ ఇన్చార్జ్, నెడ్ క్యాప్ చైర్మెన్ కేకే రాజు మాట్లాడుతూ నేటి యువతకు ముఖ్యమంత్రి స్ఫూర్తిదాయకమని ప్రతి తల్లితండ్రి జగన్మోహన్ రెడ్డి లాంటి లక్షణాలు తమ బిడ్డలకు రావాలని కోరకుంటారని అన్నారు. సుపరిపాలనతో దేశంలోనే బెస్ట్ సిఎం అనిపించుకున్నారని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇస్తూ పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. ప్రపంచ యువతకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంటు డైరెక్టర్ విజయమోహన్, స్టీఫెన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.









# నివాస ప్రాంతాల్లో బార్ అండ్ రెస్టారెంట్‌లు పెట్టవద్దు

**- స్పందనలో జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసిన నరసింహనగర్ కాలనీ వాసులు**



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్): నరసింహనగర్ లో రెసిడెన్షియల్ ప్రాంతంలో బార్ అండ్ రెస్టారెంట్ పెట్టవద్దని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే గ్రేటర్ విశాఖ14వ వార్డు పరిధిలోని నరసింహ నగర్, రెసిడెన్షియల్ ప్రాంతంలో 45-58-18 డోర్ నంబర్ లో బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటు చేస్తున్నారని తెలిసి కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు స్థానిక ప్రజలతో కలిసి స్పందన కార్యక్రమానికి వెళ్లి జాయింట్ కలెక్టర్ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.ఇక్కడ కళాశాల వుందని,నిరంతరం విద్యార్థులు,మహిళలు,పిల్లలతో రద్దీగా వుంటుందని, ఎట్టి పరస్థితుల్లోనూ ఇక్కడ బార్ పెట్టొద్దని,మమ్మల్ని ఇబ్బందులకు గురి చేయవద్దని తెలిపారు.కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, ప్రతాప్, కామేశ్వరరావు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




**గ్రేటర్ విశాఖ 35వ వార్డులో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం చేపట్టిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ వార్డు అధ్యక్షులు అలుపన కనకారెడ్డి. ముందుగా వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం భారీ కేక్ కట్ చేసి, తదనంతరం వృద్ధులకు, వస్త్రములు, పండ్లు, ఆపిల్, ఆరెంజ్, అరటి పళ్ళు పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.**

# గాజువాకలో వైశ్యరాజు జ్యూయలరీస్ 5వ బ్రాంచ్ ప్రారంభం



గాజువాక (విజయభాను న్యూస్) : వైశ్యరాజు జ్యూయలర్స్ వారి 5వ బ్రాంచ్ గాజువాక మెయిన్ రోడ్డులో ప్రారంభించడం జరిగింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ప్రధమ కొనుగోలుదారు యంవిపి బిల్డర్స్ అండ్ ఎస్టేట్స్, విశాఖపట్నం ప్రతినిధి జామి భోజరాజు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ నగరానికి దీటుగా అభివృద్ధి చెందిన గాజువాకలో వైస్ రాజు జువెలర్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నాణ్యమైన బంగారం, సరికొత్త డిజైన్తో వినియోగదారులకు బంగారు ఆభరణాలు అందించి మంచి లాభాలు పొందాలని అన్నారు. వైశ్యరాజ జూయలర్స్ అధినేత వైశ్యరాజు ఫాల్గుణరాజు మాట్లాడుతూ ప్రారంభోత్సవ ఆఫర్ గా అన్నిరకాల బంగారు ఆభరణాలపై తరుగు కేవలం 6% మాత్రమేనని, వడ్డాణము, హారము, చోకర్, నెక్లెస్, బ్యాంగిల్స్ వంటి మరెన్నో ఆభరణాలను క్యాష్, కార్డ్, ఈ ట్రాన్సఫర్ ద్వారా 6% తరుగుకే ఆభరణాలను పొందవచ్చునని తెలిపారు. అంతేకాకుండా కెజి సిల్వర్ ఆర్టికల్స్ కొనుగోలు పై రూ. 5,000/- తగ్గింపు, మరియు లక్కీడ్రాలో గెలుపొందిన వారికి 12 లక్షల విలువ గల డైమండ్ నెక్లస్ ఒక్కక్కరికి 2 లక్షల విలువల గల డైమండ్ నెక్లస్ 6మంది విజేతలకు ఇవ్వబడునని తెలిపారు . అత్యున్నతమైన డిజైన్లు, అద్భుతమైన ఆఫర్లను ప్రతీ కస్టమర్లు వినియోగించుకోవలసిందిగా వైశ్యరాజు జ్యూయలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ వైశ్యరాజు భద్రగిరి రాజు తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకోవలసిందిగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వైశ్యరాజు ఫాల్గుణ రాజు, వైశ్యరాజు నరేష్ రాజు , వైశ్యరాజు కిరణ్ కుమార్ రాజు, సిబ్బంది అధిక సంఖ్యలో కస్టమర్లు పాల్గొన్నారు.

# కేంద్రం రద్దు చేసిన చట్టాలను పునరుద్ధరించండి

**- అవసరమైతే సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేర న్యాయపోరాటం - జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు త్వరలో ప్రభుత్వ విధాన నిర్ణయం**

**- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి - జాతీయ,రాష్ట్ర ఫెడరేషన్ నేతల డిమాండ్**




విశాఖపట్నం (విజయభాను న్యూస్): దేశ వ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన నాలుగు కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందని, అయితే వాటిని తక్షణమే తిరిగి పునరుద్ధరించాలని కోరుతున్నామని ఏపీ వర్కింగ్ .జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. అంజనేయులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబులు డిమాండ్ చేశారు. సోమవారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో దేశ, రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన అనేక అంశాలను వీరు వెల్లడించారు. కేంద్రం రద్దు చేసిన నాలుగు కార్మిక చట్టాల పునరుద్ధరణ కోసం జాతీయ స్థాయిలో అనేక ప్రాంతాల ప్రెస్‌క్లబ్‌లతో కలసి కృషి చేస్తున్నామన్నారు. పార్లమెంటరీ కమిటీ నివేదిక రాగానే ఆయా చట్టాలకు సంబంధించి స్పష్టత రాకపోతే గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం న్యాయ పోరాటం చేసే అంశాన్ని తమ యూనియన్‌లు పరిశీలిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి ప్రభుత్వం విధానపరమైన ప్రకటన చేస్తామని ఇప్పటికే హామీ ఇచ్చి ఉన్నందున దాని కోసం తాము ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే సానుకూలంగా ప్రకటన వెలువడుతుందని తాము భావిస్తున్నామన్నారు. అక్రిడేషన్లకు సంబంధించి దశల వారీగా జారీ చేస్తున్నారని, చిన్న పత్రికలకు, కేబుల్‌టీవీలకు సైతం అక్రిడేషన్లు జారీ అవుతున్నాయని,ఈ ప్రక్రియలో ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామన్నారు. దేశంలో, రాష్ట్రంలో మీడియా కమిషన్‌లు ఏర్పాటు చేస్తే జర్నలిస్టులకు సంబంధించిన విధివిధానాల ప్రకారం అందరూ ఒకే రీతిన పనిచేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. దీంతో పాటు శరవేగంగా పెరుగుతున్న డిజిటల్ మీడియాకు సంబంధించి కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన మేర మార్గదర్శకాలు జారీ చేయాలని వీరు కోరారు. కేంద్రం విధివిధానాల బట్టి రాష్ట్రం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫెడరేషన్,బ్రాడ్‌కాస్ట్ యూనియన్లను మరింత బలోపేతం చేస్తామన్నారు. ఇప్పటికే ఈ రెండు యూనియన్లుకు ఏపీ ప్రభుత్వం నుంచి అధికారికంగా గుర్తింపు లభించిందని వివరించారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించి తమ పరిధి మేరకు ఎప్పటికప్పుడు ప్రభుత్వ పెద్దలతో చర్చించి ఆయా సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. విశాఖ అర్బన్ యూనిట్ అధ్యక్షుడు పి. నారాయణ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు జాతీయ, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తున్నట్లు చెప్పారు. ఈ నెల 23న రాష్ట్రస్థాయి సమావేశం జరగనుందని, అందులో పలు అంశాలను చర్చించేందుకు నివేదిక అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జాతీయ సభ్యుడు జి.శ్రీనివాసరావు, అర్బన్ యూనిట్ కార్యదర్శి అనురాధ, బ్రాడ్‌కాస్ట్ సంఘం ప్రతినిధులు రామకృష్ణ, ఎంఎస్ఆర్ ప్రసాద్, పాల్గొన్నారు.

# ఐదవ జోన్ లో బహిరంగ వేలం ప్రకటన

విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, జ్ఞానాపురం, జోన్-5, పరిధిలో గల కొత్త వార్డు నెం. 40 నుండి 63 వరకు సంబంధించిన ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపములు, రోడ్డు సైడ్ మార్కెట్లు కు తేది. 23-12-2021 న ఉదయం 10.30లకు 5వ జోనల్ కార్యాలయము నందు దిగువ తెలిపిన వివరాలు వారిగా బహిరంగ వేలము నిర్వహించ బడును. 60వ వార్డు గుల్లలపాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం. 6, 15, 20, 22, 24, 28, 32, 42, 52, 55, 57, 58, 59. 49వ వార్డు ప్రకాష్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం. 4, 7. త్రినాధపురం షాపింగ్ కాంప్లెక్స్ నెం. 2, 3, 4. 41వ వార్డు ములగాడ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం. 1, 2 ఇచ్చిన తేది నుండి మూడు సంవత్సరాల కల పరిమితి మాత్రమే, 45వ వార్డు తాటిచెట్లపాలెం రోడ్ సైడ్ మార్కెట్ ఇచ్చిన తేది నుండి తేది.31-03-2022 వరకు మాత్రమే, 48వ వార్డు బాపూజీ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం. 1, 2, 3, 4, 5, సంజీవయ్య కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణము నెం. 1, 2. 44 వ వార్డు (కొత్తది)లో షాదీఖానా కళ్యాణ మండపము, 51వ వార్డు (కొత్తది) లోని మాధవ స్వామి కళ్యాణ మండపం, 62 వ వార్డు లో (కొత్తది) మరిడిమాంబ కళ్యాణ మండపం, 55 వార్డు అశోక్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ దుకాణం నెం.3లకు మూడు సంవత్సరాల కాల పరిమితి మాత్రమే. పైన తెలిపిన వాటికీ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వారు నిర్ణయించిన ప్రకారం పాట ఖరారు కాబడిన తరువాత పాట మొత్తంలో 4వ వంతు సొమ్ము GSTతో కలిపి ధరావత్తు పాగా మిగిలిన సొమ్ము GSTతో కలిపి బ్యాంకు గ్యారెంటి ఇవ్వవలెను. తదుపరి వివరణ కొరకు జోన్-5 జ్ఞానపురం మరియు కార్యాలయము పనిదినములలో పర్యవేక్షకుని సంప్రదించవలెను.

# సంపూర్ణ గృహ హక్కు పథకం కింద ఉచిత రిజిస్ట్రేషన్ చేయాలి

వి మాడుగుల (విజయ భాను న్యూస్) : జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం కింద ప్రభుత్వం ఉచిత రిజిస్ట్రేషన్లు చేయాలని మాడుగుల టీడీపీ ఇన్చార్జి పి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు మాడుగుల బస్ స్టాండ్ ఆవరణ నుండి టిడిపి నాయకులు ర్యాలీగా మండల అభివృద్ధి కార్యాలయానికి వెళ్లి వినతి ఎంపీడీవో కు పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1983 నుండి 2011 వరకూ ప్రభుత్వం ప్రారంభించిన గృహాలకు ఇప్పుడు వన్టైమ్ సెటిల్మెంట్ చేయడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉండూరు దేవుడు, అద్దిపి ల్లి జగ్గారావు, కే నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ జన్మదినం సందర్భంగా నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలు

వి మాడుగుల (విజయ భాను న్యూస్) : ఈ నెల 21న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలో ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఎంపీడీవో ఎం పోలినాయుడు సోమవారం తెలిపారు. ముందుగా ఏ కొత్తపల్లి గిరిజన గ్రామంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించడం, పెదనంది పల్లి నుండి మూసి డి వాడ వరకు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం, ఓ టి ఎస్ డాక్యుమెంట్లను లబ్ధిదారులకు పంపిణీ చేయడం, మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

మొదటి పేజీ తరువాయి

# విశాఖలో వైయస్ఆర్ క్రికెట్ పండగ

టీంలకు చెందిన 8500 మంది క్రీడాకారులు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఒకే వేదికపై కూర్చునేలా ఏర్పాట్ల చేయడం జరిగిందని అన్నారు. ప్రతి వార్డునుండి ఐదు టీంలు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. యువతకు స్ఫూర్తి అయిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భం పురస్కరించుకొని డిశంబర్ 21న ప్రారంభించనున్న ఈ మెగా టోర్నీ పాదయాత్ర ముగింపు రోజు అయిన జనవరి 9న ముగిస్తుందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పూర్తి స్థాయి సంకేతికతను ఉపయోగించి ఈ టోర్నీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గల్లీ క్రీడాకారులను కౌంటీ అనుభవం అందించే విధంగా టోర్నీ నిర్వహించనున్నట్లు తెలిపారు. 70 మంది నిపుణులైన, అర్హత కల్గిన అంపైర్లు ఈ టోర్నీలో పాల్గొంటారని అన్నారు. 300 మంది వలంటీర్లు టోర్నీలో తమ సేవలు అందిస్తారని అన్నారు. నగర పరిధిలోని మెత్తం 15 గ్రౌండులలో మ్యాచ్ లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

**-ఎవరికి వరించునో సూపర్ ఓవర్ మ్యాచ్ అదృష్టం**

490 టీంలు పాల్గొంటున్న ఈ మెగా టోర్నీలో ప్రారంభం రోజున ప్రత్యేకంగా సూపర్ ఓవర్ మ్యాచ్ అడిచండం జరుగుతుందని, లక్కీడిప్ ద్వారా ఈ రెండు టీంలు అక్కడికక్కడే ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఒక్క ఓవర్ మ్యాచ్ లో విన్నర్ టీంకు లక్ష రూపాయలు, రన్నర్ టీంకు 50000 రూపాయలు నగదు బహుమతులు అందించడం జరగుతుందని అన్నారు. రెండు టీంల వలంటీలర్లకు సైతం ప్రోత్సహించేందుకు రూ25000 నగదు పారితోషకం అందించడం జరగుతుందని అన్నారు.

**ప్రారంభోత్సవ షెడ్యూల్**

మద్యాహ్నం ఒంటి గంట నుండి 1:30 కల్లా క్రీడాకారులు పోర్ట్ స్టేడియం వద్దకు చేరుకుంటారని, 2:30 గంటలకు క్రీడాకారులు కోవిడ్ నిభంధనలు పాటించి తమ సీట్లతో కూర్చుంటారని అన్నారు. 2:30 నుండి 2:45 గంటల మద్యలో అతిథిలు ప్రాంగణం వద్దకు చేరుకుంటారని, 2:45 గంటల నుండి 3 గంటల మద్యలో క్రీడా జ్యోతి ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం 20 నిమిషాలపాటు రాజ్యసభ సభ్యలు టోర్నమెంటు నిర్వాహకులు విజయసాయి రెడ్డి, క్రీడల శాఖా మంత్రి అవంతి శ్రీనివాస్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతారని అన్నారు. అనంరతం ఎంపీ విజయసాయి రెడ్డి ట్రోఫీని అవిష్కరిస్తారని అన్నారు. అనంతరం ఆంద్రా యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ క్రీడాకారులతో క్రీడా నియమాలు పాటిస్తామని ప్రమాణం చేయించడం జరుగుతుందని అన్నారు. మఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని కేక్ కటింగ్ జరుగుతుందని అన్నారు. అనంతరం లక్కీడిప్ ద్వారా టీంల ఎంపిక, టాస్, మ్యాచ్ నిర్వహణ, బహుమతులు ప్రదానం జరుగుతుందని అన్నారు. సాయంత్రం 4:40గంటలకు ప్రారంభ కార్యక్రమం ముగుస్తుందని అన్నారు.

**క్రీడాకారుల మద్య ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు**

యువతకు స్ఫూర్తిగా నిలిచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడి జన్మదినం పురష్కరించుకొని ఏర్పాటు చేస్తున్నవైఎస్ ఆర్ కప్ మెగా క్రికెట్ టోర్నీలో అతిధులతో కేక్ కటింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

ఈ మెగా టోర్నీ ద్వారా విశాఖనగరంతో పాటు ఆంధ్ర యూనివర్శిటీ కీర్తి దశదిశలా వ్యాప్తిస్తుందని అన్నారు. ఏయుకి చెందిన సుమారు 90 మంది ఎంపీఈడి విద్యార్థులకు ఈ టోర్నీ మంచి ఇంటర్న్ షిప్ గా ఉపయోగపడుతుందని అన్నారు. టోర్నీలో నాణ్యమైన బోజనం, రంజీ స్థాయిలో ఉపయోగించే దుస్తులు, కిట్లు అందించడం జరగుతుందని, పారిశుద్యం కోసం ప్రత్యేక టీంలు నియమించడం జరుగుతుందని అన్నారు.

**అనూహ్య స్పందన**

గత సంవత్సరం నిర్వహించిన టోర్నీలో 416 టీంలు పాల్గొనడం జరిగిందని ఈ సంవత్సరం క్రీడాకారులు నుండి అనూహ్య స్పందన లభించిందని మెత్తం 490 టీంలు పాల్గొననున్నాయని ప్రతి వార్డు నుండి 5 టీంలు వరకు పాల్గొంటున్నాయని అన్నారు.

**ఇతర ప్రాంతాల క్రీడాకారులకు అనుమతిలేదు**

ఇది కేవలం స్థానిక యువతను ప్రోత్సహించేందుకే నిర్వహిస్తున్న టోర్నమెంటని, క్రీడాకారులలోని ప్రతిభను బయటప్రపంచానికి తెలియజెప్పడమే టోర్నీ ఉద్దేశ్యమని టీంలు బయటనుండి తెచ్చుకున్న క్రీడాకారులకు ఎట్టి పరిస్థితిలో అనుమతించేది లేదని అ మేరకు ఆయా వార్డు కార్పొరేటర్లు, అధ్యక్షులు క్రీడాకారులు స్థానికతకు ఒకటికి రెండు సార్లు పరిశీలించాలని కోరారు. ఈ మేరకు పూర్తి జాబితా వెబ్ సైట్ లో పెట్టడం జరిగిందని అబ్యంతరాలు తెలియజేయవచ్చని అన్నారు.

# ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సుదీర్ఘకాలం ఆంధ్రప్రదేశ్ ను పరిపాలించాలి

**నాగవంశం కార్పొరేషన్ ఛైర్ పర్సన్ బొడ్డు అప్పలకొండమ్మ, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డు అప్పల నాయుడు దంపతులు**



విశాఖపట్నం (విజయభాను న్యూస్): ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సుద్దీర్ఘకాలం ఆంధ్రప్రదేశ్ ను పరిపాలించాలని నాగవంశం కార్పొరేషన్ ఛైర్ పర్సన్ బొడ్డు అప్పలకొండమ్మ, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డు అప్పల నాయుడు దంపతులు ఆకాంక్షించారు. సోమవారం స్వరూపానంద స్వామిని పెందుర్తి శారదాపీఠంలో దర్శించుకుని స్వామి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాది రాష్ట్ర ప్రజల మనస్సులు గెలుచుకున్నముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్నామని జగన్మోహన్రెడ్డి అయ్యురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో మరింతకాలం రాష్ట్రాన్ని పాలించాలని స్వామివారిని వేడుకున్నామని తెలిపారు. దేశంలో ఇప్పటివరకు ఏ నాయకుడూ చెయ్యని అనేక సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి అన్నివర్గాల వారికి లబ్దిచేకురుస్తున్న ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.స్వామి స్వరూపానంద ఆశీస్సులతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి నడిపించాలని ఆకాంక్షించారు. ఇప్పటికే ఎంతో మంది యువతకు ఉపాధి కల్పించి కోట్లాదిమంది మనస్సులు దోచుకున్నారని ప్రశంసించారు. విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రత్యర్థులు సృష్టించిన కష్టాలన్నీ తొలగిపోవాలని స్వామిని ప్రార్ధించినట్లు బొడ్డు అప్పల కొండమ్మ అప్పల నాయుడు దంపతులు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఆనందమార్గ ఆశ్రమం లో ఆశ్రయంపొందుతున్న అనాథ పిల్లలకు, మధ్యాహ్నం భోజనం అంద జేయనున్నట్లు తెలిపారు.

# నీటి సరఫరా ప్రాజెక్టు గోతులను త్వరితగతిన పూడ్చండి - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ

విశాఖపట్నం :- ప్రజలకు అసౌకర్యం కలగకుండా త్రాగునీటి పైపు లైను కొరకు తీసిన గోతులను వెంటనే పూడ్చాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఐదవ జోన్ 45వ వార్డు పరిధిలోని గణేష్ నగర్, నరసింహ నగర్-2 తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 24 X 7, ఎడిబి వాటర్ పైపు లైన్లు కొరకు తీసిన గోతులను పూడ్చాలన్నారు. వార్డులో యూజర్ చార్జీలు వసూలు వేగవంతం చేయాలని, అండమాన్ నికోబార్ భవన ప్రాంగణంలో చెత్త అధికంగా కనిపిస్తుందని వెంటనే భవన యజమాన్యంచే శుభ్రం చేయించాలని ఆదేశించారు. సేంద్రియ ఎరువు తయారీని ప్రోత్సహించి ప్రజలకు అవగాహన కల్పించి వారిచే ఎరువు తయారీ చేసేవిధంగా చూడాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో ఉన్న ప్రతి అంశం సచివాలయ కార్యదర్శిలు పూర్తిగా తెలుసుకొని, ప్రజలకు అవగాహన కల్పించి లక్ష్యాన్ని సాధించాలన్నారు.

## CHANGE OF NAME

I, RAYUDU SAILAJA (Old Name) W/O. MALLIPUDI VENKATA SATYANANDARAO R/o. D.No.8-76, Naiduthota, Vepagunta post, Pendurthy, Visakhapatnam. Change my name from RAYUDU SAILAJA(Old Name) to MALLIPUDI SAILAJA(New Name) hence forth I am being Called as MALLIPUDI SAILAJA for all purpose.

## CHANGE OF NAME

I, YANGATI NEELA (Old name) W/o. YANGATI ROBERT R/o.14-252, RAJENDRA NAGAR, ARILOVA, VIZAG Changing My name from YANGATI NEELA (OLD NAME) to YANGATI LEELAVATHI (NEW NAME) W/o. YANGATI ROBERT henceforth being called as YANGATI LEELAVATHI (NEW NAME) for all Purposes.


# సీఎం జగన్ జన్మదిన వేడుకలకు అంతా సిద్ధం

**- నేడు ఏ.కొత్తపల్లిలో వైఎస్ఆర్ విగ్రహావిష్కరణ**




దేవరాపల్లి (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి 49 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల వైస్ ఎంపీపీ చింతా బుల్లిలక్ష్మి, గ్రామ సర్పంచ్ చింతా సత్య వెంకటరమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. వీటితో పాటు గ్రామ సచివాలయ భవనం ప్రారంభం ఉందన్నారు. ఈ సందర్భంగా మదర్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో రక్తదాన శిబిరం, అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, మాడుగుల శాసనసభ్యులు బూడి ముత్యాలనాయుడు, అనకాపల్లి ఎంపీ బిశెట్టి సత్యవతి, మాడుగుల నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల నుంచి ఎంపీపీలు, జెడ్పీటీసీలు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు హాజరుకానున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## నేడు కొయ్యూరులో సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు

కొయ్యూరు (విజయభాను న్యూస్): ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం ఎంపిడిఒ ఆఫీస్ ఆవరణలో కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్‌బాబు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు కేకు కటింగ్, అనంతరం మొక్కలు నాటడం వంటి పలు కార్యక్రమాలు పాటుగా పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యత చాటి చెప్పేలా మండలంలో లి మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కార్పొరేషన్ డైరెక్టర్లు, వైసిపి నాయకులు, మెంబర్లు, అభిమానులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది హాజరు కావాలని వైసిపి నాయకులు తెలిపారు.

# వ్యక్తి అనుమానాస్పద మృతి



మధురవాడ (విజయభాను న్యూస్): అపార్ట్మెంట్ లో ఒంటరిగా నివాసం ఉంటున్న ఓ వ్యక్తి అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన సంఘటన పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు అందించిన వివరాల మేరకు డోకి శ్రీనివాసరావు 36 ఓ ప్రైవేట్ కంపెనీలో మార్కెటింగ్ ఉద్యోగిగా పని చేస్తున్నాడు, భార్య సంతోషితో విభేదాల కారణంగా పిఎం పాలెం కార్ షెడ్ సమీపంలో ఓ అపార్ట్ మెంట్ లో ఒంటరిగా నివాసముంటున్నాడు. మృతుడి సమీప బంధువు ఈ నెల 12 వ తారీకున గ్యాస్ సిలిండర్ కోరగా దానికోసం పలుమార్లు ఫోన్ చేసినా సమాధానం రాక పోవడంతో ఆదివారం సాయంత్రం మృతుడు నివాసముంటున్న ఇంటికి వెళ్లిచూడగా లోపటి నుండి గడియ పెట్టి ఉండడంతో వాచ్ మన్ సాయంతో పోలీసులకు సమాచారం అందించారు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తలుపులు తెరిచి చూసేసరికి డోకి శ్రీనివాసరావు బాత్రూంలో మృతి చెంది ఉన్నాడు, పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్కు తరలించిన బంధువు చిన్నారి రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పీఎం పాలెం సీఐ రవికుమార్ తెలిపారు.





## జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా జడ్పీటిసీ లాలం రాంబాబు



అచ్యుతాపురం (విజయ భాను న్యూస్) :: జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటి సభ్యులుగా అచ్యుతాపురం మండల జడ్పీటిసీ లాలం రాంబాబు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తనకు పదవి రావ డానికి కృషి చేసిన ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు కు, మాజీ డీసీసీబి చైర్మన్ యు సుకుమార్ వర్మ కు , జడ్పీ చైర్మన్ సుభద్రకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్టాండింగ్ కమిటి సభ్యులుగా నియ మితులైన జడ్పీటిసీ లాలం రాంబాబును పలువురు ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలియజేశారు

### గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

మాకవరపాలెం :మాకవరపాలెం మండ లం దాలింపేట బ్రిడ్జి ఏలేరు కాలువ వద్ద గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైందని మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. సుమారు 50 సంవత్సరాలు వయస్సు ఉంటుందని, పచ్చరంగు చీర, జాకెట్, సిల్వర్ కడియం ధరించినట్లు తెలిపారు. ఎవరైనా గుర్తిస్తే సమాచారం ఇవ్వాలని చెప్పారు.

# శాస్త్ర విజ్ఞానంపై ప్రత్యక్ష జ్ఞానం పెంపొందించాలి

**టికాబ్స్ ఇ ప్రయోగశాలను ప్రారంభించిన వీసీ ప్రసాద రెడ్డి**



టికాబ్స్ఇ ప్రయోగశాలను ప్రారంభిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ (విజయభాను న్యూస్): విద్యార్థులకు శాస్త్ర విజ్ఞానంపై ప్రత్యక్ష జ్ఞానం పెంపొందించాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ జువాలజీ విభాగంలో ద సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ అప్లయిడ్ బయోలాజికల్ ఎంటర్‌ప్యూనర్‌షిప్ (టికాబ్స్ ఇ) ప్రయోగశాలను ఆంధ్ర విశ్వవిద్యాలయం జువాలజీ విభాగంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ ఫోరన్సిక్ ల్యాబ్‌ను ఏయూలో ఏర్పాటు చేసే దిశగా ఆచార్యులు ఆలోచన చేయాలని సూచించారు. విద్యార్థులు పూర్తిస్తాయిలో ప్రయోగశాలలో పనిచేస్తూ ప్రత్యక్ష జ్ఞానాన్ని పొందాల్సిన అవసరం ఉందన్నారు.

ఏయూ విద్యార్థులకు ఈ ప్రయోగశాలలో పనిచేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో టి కాబ్స్ ఇ వ్యవస్థాపకులు డాక్టర్ యెడ్డి రవికుమార్, ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాబు, జువాలజీ విభాగాధిపతి ఆచార్య యు.షమీమ్, విశ్రాంత ఆచార్యులు జ్ఞానమణి, ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, ఇంక్యుబేసన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు, సిఎస్ఓ మహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన వర్గాల వారికి శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం

**- సీఎం జగన్ ఆదేశాలతో టీటీడీ పెద్ద ఎత్తున హిందూధర్మ ప్రచారం చేస్తోంది**

**- మతమార్పిడులు అరికట్టడమే ధ్యేయం**

**- కనిగిరి,దర్శిలో కల్యాణమండపాలకు శంకుస్థాపనచేసిన టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి**



ప్రకాశం రూరల్ (విజయభాను న్యూస్) : వెనుకబడిన వర్గాల వారికి శ్రీవారి వైకుంఠ ద్వారం ( ఉత్తర ద్వారం) దర్శనం ఉచితంగా కల్పించడమే ద్యేయంగా టీటీడీ అన్ని చర్యలు తీసుకుంటుందని టీటీడీ ధర్మకర్తల మండలి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి ప్రకాశం జిల్లాలోని కనిగిరి, దర్శి ప్రాంతాల్లో నిర్మించనున్న టిటిడి కల్యాణమండపాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ దర్శిలో ఎకరన్నర భూమిలో కోటిన్నర రూపాయల ఖర్చుతో నిర్మించే ఈ కళ్యాణ మండపం లో 630 మంది అతిథులతో పెళ్ళి చేసుకోవడానికి అనుగుణంగా పెళ్ళి మండపం, డైనింగ్ హాల్, వధూవరుల వసతి గదులు ఇతర సదుపాయాలన్నీ ఉంటాయన్నారు. కనిగిరిలో ఎకరం భూమిలో 2 కోట్ల రూపాయలతో కల్యాణ మండపం నిర్మిస్తామని, ఇక్కడ 630 మంది అతిథులతో పెళ్ళి చేసుకోవడానికి అనుగుణంగా పెళ్ళి మండపం, డైనింగ్ హాల్, వధూవరుల వసతి గదులు ఉంటాయని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు గత రెండున్నరేళ్లుగా టీటీడీ పెద్ద ఎత్తున హిందూధర్మ ప్రచారం చేస్తోందన్నారు. వెనుక బడిన ప్రాంతాలు, ఎస్సీ, ఎస్టి, బిసి, మత్స్య కార గ్రామాల్లోని పేద ప్రజలకు ఉచితంగా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం చేయిస్తున్నామని చెప్పారు. టీటీడీ బోర్డు నిర్ణయం మేరకు బ్రహ్మోత్సవాల సందర్భంగా రోజుకు వెయ్యి మందికి చొప్పున ఎస్సీ, ఎస్టి, బిసి, మత్స్య కార గ్రామాల పేదలకు ఉచితంగా స్వామివారి దర్శనం చేయించామని చైర్మన్ వివరించారు. అదే విధంగా జనవరి 13 వ తేదీ నుంచి 10 రోజుల పాటు జరిగే వైకుంఠ ద్వార దర్శనం కూడా వీరికి ఉచితంగా చేయించాలని బోర్డు నిర్ణయం తీసుకుందన్నారు.

మత మార్పిడులు అరికట్టడానికి ఈ నిర్ణయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సుబ్బారెడ్డి చెప్పారు.ఎస్సీ, ఎస్టి,బిసి, మత్స్య కార గ్రామాల్లో పెద్ద సంఖ్యలో ఆలయాలు నిర్మిస్తున్నామన్నారు.

గుడికో గోమాత కార్యక్రమం ద్వారా దేశ వ్యాప్తంగా ప్రతి ముఖ్య ఆలయంలో భక్తులు గోపూజ చేసుకునే ఏర్పాట్లు చేస్తున్నట్లు సుబ్బారెడ్డి తెలిపారు..

గోమాత, దూడ పోషణ చూసుకోవడానికి ముందుకొచ్చే ఆలయాలకు ఉచితంగా గోవు,దూడ అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 100 ఆలయాలకు గోవు, దూడలు ఉచితంగా అందించామనీ, రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున చేయడానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు.. గో సంరక్షణ కోసం అనేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే గో ఆధారిత వ్యవసాయం ప్రోత్సహించడానికి టీటీడీ అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇలాంటి రైతులకు ఉచితంగా ఆవు, ఎద్దులు అందిస్తున్నామని ఆయన చెప్పారు.

తెలుగు రాష్ట్రాల్లోని గో శాలలను ఒక గొడుగు కిందకు తెచ్చి వాటికి అవసరమైన సహాయం అందించే ప్రణాళికలు తయారు అవుతున్నాయన్నారు. ఇందుకోసం కార్పొరేట్ సంస్థలతో త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నామని ప్రకటించారు. భగవంతుడిని భక్తుల చెంతకు తెచ్చే విధంగా పెద్ద ఎత్తున శ్రీవారి కల్యాణాలు నిర్వహించనున్నామని చెప్పారు. నాగులుప్పలపాడులో కూడా కళ్యాణ మండపం మంజూరు చేయడం జరిగిందని, గ్రామ ప్రజలు భూమి తో పాటు వారి కాంట్రిబ్యూషన్ అందిస్తే నిర్మాణం కోసం టీటీడీ అధికారులు టెండర్లు పిలుస్తారని చెప్పారు. మార్కాపురంలో 55 సెంట్ల భూమిలో రూ.99.80 లక్షలతో మొదటి ఫ్లోర్ లో 200 మందితోను, రెండవ ఫ్లోర్ లో 400 మంది అతిథులతో పెళ్ళి చేసుకునే విధంగా కళ్యాణ మండపం నిర్మించి గతయేడాది డిసెంబరు 6వ తేదీ ప్రారంభించామన్నారు. అలాగే సింగరకొండలో 99 సెంట్ల భూమిలో 120 మంది అతిథులతో పెళ్ళి చేసుకోవడానికి అనుకూలంగా రూ.58 లక్షలతో నిర్మించిన కళ్యాణ మండపం కూడా అదే రోజు ప్రారంభించామన్నారు.

ఒక కోటి 50 లక్షలతో మేదర మెట్లలో కల్యాణ మండపం నిర్మాణానికి కూడా గత సంవత్సరం డిసెంబరు 6 వతేదీ శంఖుస్థాపన చేయడం జరిగిందని, పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఇక్కడ 630 మంది అతిథులతో పెళ్ళి చేసుకోవడానికి సకల సదుపాయాలు కల్పించబోతున్నామన్నారు.ఎర్రగొండ పాలెంలో ఎకర 40 సెంట్లల్లో కోటి 30 లక్షల రూపాయల ఖర్చుతో కళ్యాణ మండపం నిర్మాణానికి కూడా అదే రోజు శంఖుస్థాపన చేశామని, ఇక్కడ 455 మంది అతిథులతో అన్ని సదుపాయాలతో పెళ్ళి చేసుకునే ఏర్పాట్లు చేయడం జరుగుతుందని వివరించారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా అద్దంకి లో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి 3.60 కోట్లు మంజూరు చేశామన్నారు. మోటుపల్లి లో కోటి రూపాయలతో శ్రీ కోదండ రామ స్వామి ఆలయ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేశామన్నారు. సింగర కొండ శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం రాజగోపురం నిర్మాణానికి 2 కోట్లు మంజూరు చేసినట్టు చెప్పారు. కాకర్ల లో శ్రీ త్యాగరాజస్వామి వారి విగ్రహం ఏర్పాటుకు అవసరమైన నిధులు అందించామన్నారు. జిల్లాలోని అన్ని కళ్యాణ మండపాల ఆవరణంలో రూ 5 లక్షల వ్యయం తో శ్రీవారి ఆలయాలను నిర్మిస్తామని, దశల వారీగా ఈ ఆలయాల నిర్మాణం పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు శ్రీ బుర్రా మధుసూదన్ యాదవ్, ఎమ్మెల్యే శ్రీ వేణుగోపాల్, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ, మున్సిపల్ చైర్మన్ శ్రీ షేక్ అబ్దుల్ గఫార్ తదితరులు పాల్గొన్నారు.


**IN THE HON'BLE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**

**O.S. 612/2020**

Between:
Indian Overseas Bank, Dwarakanagar Branch,
Visakhapatnam represented by its Chief Manager ...Plaintiff
AND
Raju J Potnuru & Another ...Defendants

**SUMMONS**

To,
**Defendant No. 1 :**
**Raju J Potnuru,** S/o.Gavarayya Potnuru,
aged about 52 years, R/at D No. 52-13-17-8/2, Resapuvanipalem,
Near Audi showroom, Visakhapatnam-530013 or working as Employee ID No: 124112, Operator-G-II, MV sec/MT, EMP ID No.MV003653,
Visakhapatnam Port trust, Visakhapatnam.
**Defendant No. 2 :**
**Bondi Anuradha alias Potnuru Anuradha,**
aged about 45 years, R/at D No:52-13-17-8/2, Resapuvanipalm,
Near Audi showroom, Visakhapatnam-530013 or at D.No: 14-7-16,
Head Post Office Street, Parvathipuram, Vizianagaram-535501.

Whereas the above named plaintiff has instituted a suit against you both of you for the recovery of an amount of **Rs.8,23,946/-** and other reliefs. You are hereby summoned to appear in the Court in person or by a Pleader duly instructed and able to answer all material question relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 24 th day of **December 2021 at 10:30 a.m** to answer the claim and at the day fixed for your appearance is appointed for the final disposal of the suit you must be prepared to file written statement within thirty days and produce on that day all the Witness upon whose evidence and all the documents upon which you intend to rely in support your defense failing which the matter will be disposed as per law.

(By Order of the Hon'ble Court)
**K.M. GUPTA**
**K. VAMSI KRISHNA**
Advocates
Visakhapatnam

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**

**Dispute. No.7/2021**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta) pvt. Ltd,**
**Waltair Branch,Visakhapatnam ... Disputant**
**AND**
**Sri. Vuppalapati Padmaja Kumari & Others ...Opponents**
**OPP- 4: Vardhanapu Vivek Ranjith Roy, S/o.jai Kumar, Hindu,**
**Aged 42 years,R/o. D.No.53-22-12, Chaitanya Nagar, Maddilapalem,**
**Visakhapatnam- 530022.**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against you recovery of Dispute amount with subsequent interest and costs, and the Hon'ble court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court at District Registrar of Chits /Arbitrator, 6th Floor, Udyog Bhavan, vuda Complex, siripurarn, visakhapatnam-530003, in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **20-01-2022 at 11.00 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined n your absence.

**Adjournment Date : 20-01-2022**

**Sri.P.SATYANARAYANA &**
**sri N.P.Raju**
**Advocates**
**Visakhapatnam.**

**IN THE HONOURABLE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**

**O.S.415/2020**

Between :
1. Sri Paladugu Naveen Kumar & 2 others
Rep. by their GPA Holder Sri Sanapala Bangaru Raju ...Plaintiffs
And:
1. Sri. Bhamidi Rama Rao & another ...Defendants

**NOTICE**

**D-1** Sri.Bhamidi Rama Rao, S/o Late Taviti Naidu, Hindu, aged 54 Years, R/o D.No.39-16-1, Opp.Kanaka Durga Kalyana Mandapam,Madhavadhara Main Road,Visakhapatnam.

Please take notice and appear either in person or through an Advocate before Honourable Court of the **THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM on 5-01-2022 at 10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will pass an ex-parte orders against both of you

This is the order of Honourable Court of the **THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**

**D.V.V.R.PRATAP**
**R.SARADA**
Advocates
Visakhapatnam.

**IN THE HONOURABLE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**

**I.A.224/2020 IN O.S.415/2020**

Between :
1. Sri Paladugu Naveen Kumar & 2 others
Rep. by their GPA Holder Sri Sanapala Bangaru Raju ...Petitioners/Plaintiffs
And:
1. Sri. Bhamidi Rama Rao & another ...Respondents/Defendants

**NOTICE**

**R-1** Sri.Bhamidi Rama Rao, S/o.Late Taviti Naidu, Hindu, aged 54 Years, R/o D.No.39-16-1, Opp.Kanaka Durga Kalyana Mandapam,Madhavadhara Main Road,Visakhapatnam.

Please take notice and appear either in person or through an Advocate before Honourable Court of the **THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM on 5-01-2022 at 10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will pass an ex-parte orders against both of you

This is the order of Honourable Court of the **THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**

**D.V.V.R.PRATAP**
**R.SARADA**
Advocates
Visakhapatnam.

**IN THE HONOURABLE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**

**I.A.283/2020 IN O.S.415/2020**

Between :
1. Sri Paladugu Naveen Kumar & 2 others
Rep. by their GPA Holder Sri Sanapala Bangaru Raju ...Petitioners/Plaintiffs
And:
1. Sri. Bhamidi Rama Rao & another ...Respondents/Defendants

**NOTICE**

R-1 Sri.Bhamidi Rama Rao, S/o Late Taviti Naidu, Hindu, aged 54 Years, R/o D.No.39-16-1, Opp.Kanaka Durga Kalyana Mandapam,Madhavadhara Main Road,Visakhapatnam.

Please take notice and appear either in person or through an Advocate before Honourable Court of the **THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM on 5-01-2022 at 10:30 A.M** and file your objections if any failing which the Hon'ble Court will pass an ex-parte orders against both of you

This is the order of Honourable Court of the **THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**

**D.V.V.R.PRATAP**
**R.SARADA**
Advocates
Visakhapatnam.

**IN THE HON'BLE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**

**O.S.846/2020**

Between :
State Bank of India, RACPC-1
Visakhapatnam, Rep. by its Manager ...Plaintiff
And
Sri Pokala Haritha & Another ...Defendants

**SUMMONS**

**To,**
**Defendant No.1:**
**Sri Pokala Haritha,** D/o. Pokala Tirumaleswar Rao,
R/at. D.No.15-14-13, Sai Sree Vihar, TF-2, Krishna Nagar,
Visakhapatnam-530002.
**Defendant No.2 :**
**Sri PokalaTirumaleswar Rao,** S/o. Srinivasa Rao,
R/at. D.No.15-14-13, Sai Sree Vihar, TF-2, Krishna Nagar,
Visakhapatnam-530002.

Please take notice that the above plaintiff has filed the suit against you for recovery of an amount of **Rs.5,49,192/-** together with subsequent interest and other reliefs. The above suit stands posted to **06-01-2022** for your appearance either in person or through a Pleader on the above said date in the said Court at **10:30 A.M** to answer the claim, failing which the matter will be disposed off as per law.

(By Order of the Hon'ble Court)
**V. VISWANADHAM**
Advocate
Visakhapatnam,
**Cell : 9989032163**

# విజయభాను

## సంపాదకీయం

## ప్రమాదకర పోకడలు

రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా ప్రభుత్వాలు ఏవైనా చట్టాలు చేసినా, చర్యలు చేపట్టినా వాటిని అడ్డుకొని రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించాల్సిన న్యాయ వ్యవస్థలో ఇటీవల ఆ రాజ్యాంగ స్ఫూర్తికి భంగం కలిగించే పోకడలు ముందుకు రావడం ఆందోళనకరం. ఆర్ఎస్ఎస్ అనుబంధ 'ఆదివక్త పరిషత్' ఇటీవల నిర్వహించిన 'ధర్మ - భారత రాజ్యాంగం : పరస్పర దార్శనికత' సదస్సులో జమ్ముకాశ్మీర్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పంకజ్ మిథాల్ చేసిన వ్యాఖ్యలు ఆ కోవకే చెందుతాయి. రాజ్యాంగ పీఠికలోని సామ్యవాదం, లౌకికవాదం పదాల వల్ల భారత్‌లో ఆధ్యాత్మిక భావన విస్తరణకు నోచుకోకుండా కుంచించుకు పోయిందన్నది ఆయన ఆవేదన! సామ్యవాద లక్షణం భారత్‌లో అనాదిగా నిబిడీకృతమైన భావన అని, ప్రజలందరి బాగోగులనూ చూసుకునే శక్తి ఉందని ఆయనే చెప్పారు. అలాంటప్పుడు ఇక సామ్యవాదం పదంతో వచ్చిన ముప్పేమిటి? పైగా పాండవులు మొదలు మౌర్యులు, గుప్తులు, మొఘలులు, చివరకు ఆంగ్లేయులు వరకు ఎంతమంది పాలన సాగించినా ఏనాడూ ముస్లింలు, క్రైస్తవులు, హిందువులు అనే చీలికలు రాలేదట! ఆధ్యాత్మిక దేశంగా వారంతా భారత్‌ను ఆమోదించినందునే ఇది సాధ్యమైందని ఆయన చెప్పుకొచ్చారు. స్వతంత్ర సంగ్రామంలో చిల్లిగవ్వంత పాత్ర కూడా లేని సంఘ్ పరివార్ సదస్సులో ప్రసంగించే వ్యక్తులకు.. మతం పేరిట ప్రజలను చీల్చి చెండాడిన ఆంగ్లేయుల అరాచకాలు స్మరణకు రాకపోవడంలో వింతేముంది? సెక్యులర్ అనే పదం సంకుచిత వైఖరితో కూడినదనేది ఆయన వ్యక్తం చేసిన మరో ఆవేదన! అనాదిగా అధ్యాత్మిక దేశంగా పరిఢవిల్లిన దేశం పేరు కచ్చితంగా 'ఆధ్యాత్మిక గణతంత్ర భారత్'గా ఉండి తీరాలట! రాజ్యాంగ విలువలను పరిరక్షించాల్సిన న్యాయమూర్తి నోట ఇటువంటి వ్యాఖ్యలు వెలువడటం రాజ్యాంగ విరుద్ధం కాదా?

భావ ప్రకటనా స్వేచ్ఛ సాధారణ పౌరులతో పాటు న్యాయపాలికలకూ ఉంటుంది. కానీ ఆ భావ ప్రకటనా స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్నే దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేయడం సమర్థనీయమా? అందునా న్యాయమూర్తులు వంటి అత్యున్నత పదవుల్లో ఉన్నవారు...రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సినవారు అలాంటి వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదు. రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తామని ప్రమాణం చేసిన వ్యక్తి ఆ రాజ్యాంగ మౌలిక స్ఫూర్తినే మంటగలిపే విధంగా తీవ్ర వ్యాఖ్యలు చేయడం కంటే నేరమేముంటుంది? పరుల పట్ల సహనం, ప్రశ్నించేతత్వం, ప్రజలందరూ సమానంగా ఉండాలనే సామ్య వాదతత్వం ఇతిహాసాల్లోనూ, ఆధ్యాత్మిక సాహిత్యంలోనూ కోకొల్లలుగా ఉండవచ్చు. కానీ మనుధర్మ మదాంధకారంలో పెత్తందారి పాలకగణం అణగారిన ప్రజలపై ఈనాటికీ సాగిస్తున్న అరాచకాలను సాహితీ ఉద్గ్రంథాలేవీ అడ్డుకోలేకపోయాయి. సర్వ అరిష్టాలకు మూలమైన ఆ మనుధర్మమే శాసనంగా ఉండాలనే హిందూత్వ ఎజెండాకు న్యాయపాలికలు వంత పాడటం ప్రజాస్వామ్యానికి చేటు తెస్తుంది.

శాసన వ్యవస్థ (చట్టసభలు), కార్యనిర్వాహక వ్యవస్థ (ప్రభుత్వం), న్యాయ వ్యవస్థ మూడు కూడా రాజ్యాంగానికి లోబడి వేటికవే స్వతంత్ర వ్యవస్థలు. రాజ్యాంగం నిర్దేశించిన మార్గదర్శనంలో ప్రజాస్వామ్యయుతమైన పాలన ద్వారా ప్రజా సంక్షేమానికి, దేశాభివృద్ధికి కృషి చేయడమే మూడింటి ప్రధాన కర్తవ్యం. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడే బృహత్ కర్తవ్యం న్యాయవ్యవస్థది. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన న్యాయవ్యవస్థ ఇలా పాలకుల ఒత్తిళ్లకు లొంగిపోయి చౌకబారు, మూఢత్వ భావనలను జొప్పించాలనుకోవడం సరికాదు. అయోధ్య-బాబ్రీ మసీదు కేసు లోనూ మత మౌఢ్యపు విశ్వాసాలే ప్రాతిపదికలయ్యాయి. శబరిమల, శని శిగ్నాపుర్ ఆలయాల్లో మహిళల ప్రవేశానికి సంబంధించిన కేసుల్లోనూ మతతత్వ సంప్రదాయాల విరగబాటుకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు సమాధైపోయాయి. అయోధ్య తీర్పు వెలువరించిన ఓ న్యాయమూర్తి పదవీ విరమణ పొందిన వెనువెంటనే ప్రభుత్వ పదవి పొందడం వంటి పరిణామాలు న్యాయ వ్యవస్థ నిష్పాక్షికతనే ప్రశ్నార్థకం చేశాయి. సామ్యవాదం, లౌకికవాదం ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వంటివి. రాజ్యాంగ పునాదులనే సవాలు చేసే తీవ్ర వ్యాఖ్యలు చేసన న్యాయమూర్తి ఆ పదవిలో కొనసాగే నైతిక అర్హత కొల్పోయారు. రాజ్యాంగ పరిరక్షులుగా రాష్ట్రపతి సదరు న్యాయమూర్తిని తక్షణమే తొలగించాలి. న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీసే ఇలాంటి పరిణామాలు పునరావృతం కాకుండా న్యాయవ్యవస్థే తనను చక్కదిద్దుకోవాలి. తద్వారా రాజ్యాంగ లౌకిక, ప్రజాస్వామ్య సారాన్నీ పరిరక్షించాలి.

## మూడు రాజధానులతోనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి

### - ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ ఆట, పాట



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మూడు రాజధానులు తోనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందని ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ ఆధ్వర్యంలో సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆట,పాట నిర్వహించారు. ఈ సందర్బంగా దేవిశ్రీ పాట తో అక్కడ ప్రజలను ఆలోచింపచేశారు. పద పద పద పద పద పద మని బిరా బిరా బిరా బిరా బిరా నడు అని కదులు తున్నది ఇది కదులుతున్నది జన ప్రభంజనం సమరానికి సై సై అంటూ ఉరకేస్తూ ఉంది ఒంగోలు గిత్తలు వలే రంకెలేస్తూ ఉంది అంటూ పల్లవి తో సాగిన పాట తూటాలా పేలింది గత పాలకులు చేసిన తప్పిదాలు ను కళ్ళకు కట్టినట్టు పాడి వినిపించారు. మూడు రాజధానులు కోసం జరుగుతుంది ఈ పోరాటం రాష్ట్రమంతా అభివృద్దే ఇదే కదా మా నినాదం అంటూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశంసలు తో ముంచెత్తారు. అది నుండి రాయలసీమను ఎనకకు ఎందుకు నెట్టారు సిరులు పండే ఉత్తరాంధ్రను ఏమని మీరు ఒదిలేసారో అంటూ చంద్రబాబు ని ఏకీపారేశారు. రెండో చరణం లో గత ప్రభుత్వం చేసిన తప్పుల్ని దూబట్టారు. అమరావతి రైతులు భూములు చంద్రబాబు లక్షణంగా బొంచేసిన తీరు చూస్తుంటే నెడైన కళ్ళు తెరవరా అని అమరావతి రైతుల్ని ఉద్దేశించి పాడిన పాట అందరిని ఆలోచింప చేసింది.

## డిసెంబర్ 24 న బటర్ ఫ్లయ్ క్వీన్ పోటీలు

-కార్యక్రమ పోస్టర్ ను విడుదల చేసిన జి వీ ఎం సీ కమిషనర్ లక్ష్మి షా.
- 16 నుండి 32 సంవత్సరాల మహిళలు పాల్గొనే అవకాశం
- సాయంత్రం 4:00 గంటల నుండి 8:00 గంటల వరకు కార్యక్రమం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : 2021 వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ , ఒక సరికొత్త సంవత్సరానికి అడుగుపెట్టాలి అనే ఉద్దేశం తో బటర్ఫ్లై రాంప్ క్వీన్ పోటీలు నిర్వహిస్తున్నామని వీరుమామ తెలిపారు. ఈ పోటీలు 16 నుండి 32 సంవత్సరాల మహిళలు పాల్గొంటారని , ఇందులో మొదటి ముగ్గురికి కిరీట ధారణ తో పాటు , బహుమతులు ఉంటాయని , అలాగే అదే రోజున బ్యూటిఫుల్ కేక్ మరియు పిల్లలకి క్యూట్ శాంతా పోటీలు నిర్వహిస్తున్నామని , ఈ కార్యక్రమం హోటల్ ఓషన్ విస్టా బే లో జరుగుతాదని, ప్రవేశం ఉచితమని,పాల్గొనాలి అనుకునే వారు 9912999949 లో పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు , కార్యక్రమ పోస్టర్ ను జి వీ ఎం సీ కమిషనర్ లక్ష్మి షా విడుదల చేసి, విశాఖ లో ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని, టూరిజం ను చక్కగా ప్రమోట్ చేయాలని వీరుమామ, బీ బీ జీ గ్రూప్ ని అభినందించారు.

## ఆదివాసి భాష విద్యా వాలంటీర్లపై పోలీసుల దాడిని ఖండించండి



అరకులోయ (విజయభాను న్యూస్) జనసేన ఎక్స్ ఎంపిటిసి సాయి బాబా, దురియా, అరుకు నియోజకవర్గం గిరిజన ఆదివాసి భాష విద్య వాలంటీర్లను రెన్యువల్ చేయడం చేతకాక, శాంతియుతంగా తమ సమస్యలను పరిష్కరించాలని పాడేరు ఐటీడీఏ ప్రాంగణంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్న ఆదివాసి విద్య వాలంటీర్లను పోలీసులు దాడి చేయడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ ఎక్స్ ఎంపిటిసి సాయిబాబా, దురియా పత్రిక ప్రకటనలు ద్వారా తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి భాష విద్య వాలంటీర్ల సమస్యను పరిష్కరించడం చేతగాక, వారిపై లాఠీఛార్జ్ చేయడం సరైన పద్ధతి కాదని, తక్షణమే ప్రభుత్వం భాష వాలంటీర్ల సమస్యను పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, ప్రభుత్వం స్పందించకుండా రెండు వారాలుగా న్యాయం చేయాలంటూ రిలే నిరాహార దీక్ష చేపడుతున్నా భాష విద్య వాలంటీర్లను అధికారులు స్పందించకుండా వారిపై పోలీసులను ఊసు గొల్పి తీవ్రంగా పైశాచికంగా దాడి చేయడామ్ ప్రభుత్వ సంబంధిత అధికారుల తీరుపై విశాఖ మన్యం ప్రాంతపు రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా సంఘ నాయకులు, గిరిజనులు ప్రతి ఒక్కరు ఖండించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## జీవో.నెం.3 పునరుద్దరించాలి

## విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి





**రాష్ట్ర ప్రభుత్వ వెబ్‌సైట్స్ నుంచి ఎస్టీ తెగలను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి. మాతృభాష విద్యా వాలంటీర్లను రెన్యువల్ చేసి, బకాయి జీతాలు చెల్లించాలి, విఎంఆర్‌డిఎ పరిధి నుంచి నాన్‌షెడ్యూల్ గిరి జన గ్రామాలను మినహాయించాలి. 5వ షెడ్యూల్లో కలపాలి.**

అనంతగిరి (విజయభాను న్యూస్) : జిల్లా పరిషత్ సమావేశంలో, అనంతగిరి, జెడ్పీటీసిదీసరిగంగరాజుబిమాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నూరు శాతం స్థానిక గిరిజన యువతకు ఉద్యోగ రిజర్వేషన్ కల్పించడం చట్టవిరుద్ధమని, గౌరవ సుప్రీం కోర్టు వారు 2020 ఏప్రిల్ 22 న జిఓ నెంబర్ 3 ను రద్దు చేసినప్పటి నుండి నేటి వరకు ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగం భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడం లేదు. అర్హులైన గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఉన్న ప్రమోషన్స్ ఇవ్వడం లేదు. సుప్రీం కోర్టు తీర్పును పునర్ సమీక్ష చేయాలని గిరిజనులు పోరాడుతున్నారు. గిరిజనుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని 5వ షెడ్యూల్ క్లాజ్ 2 ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా చట్టబద్ధత కల్పించుటకు, రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధమైన ప్రక్రియకు చర్యలు తీసుకోకపోవడంతో గిరిజనులు తీవ్ర నిరాశతో, ఆందోళన చెందుతున్నారన్నారు. ఆదివాసీ యువత జీవన ప్రమాణాల అభివృద్ధి కోసం నూరు శాతం ఉద్యోగ రిజర్వేషన్ పునరుద్ధరణకై జీవో నెం. 3 పునరుద్ధరణ కోసం ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు సిఫార్సు చేయాలని కోరారు. విశాఖస్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించే చర్యలు కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం తీవ్రతరం చేసింది. కార్మికులు, ప్రజలు రాష్ట్రవ్యాప్తంగా స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు పెద్ద ఎత్తున పోరాడుతున్న విషయం తెలిసిందే. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత విశాఖ ప్రజలతో పాటు జిల్లా పరిషత్ మరియు ఎన్నికైన జెడ్పిటిసి సభ్యులుపై కూడా ఉంది. 30వేల మందికి ప్రత్యక్షంగాను, పరోక్షంగా మరో లక్షమందికి ఉపాధి కల్పిస్తుదన్నారు. ఈ పరిశ్రమ ప్రభుత్వరంగంలో కొనసాగితేనే విశాఖ జిల్లా అభివృద్ధి కొనసాగుతుంది. ప్రభుత్వరంగ సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బిసి, మహిళా, వికలాంగుల రిజర్వేషన్లు అమలౌతున్నాయి. ప్రైవేట్ సంస్థల్లో ఇవేవి అమలుకావు. సామాజిక న్యాయానికి తీవ్రమైన విఘాతం కలుగుతుంది. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్‌లో ఎస్టీ వాల్మీకి, భగత, గౌడ తెగలను నుండి తొలగించడంతో గిరిజన ప్రజలు తీవ్ర మనోవేదనకు గురయ్యారన్నారు. గిరిజనుల ఆందోళన పై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం వెబ్ సైట్ లో పునరుద్ధరణ చేశారు. ఎస్టీ వాల్మీకి, భగత తెగలను తొలగించడం రాజ్యాంగ విరుద్ధం. కావున ఎస్టీ వాల్మీ, భగత, గౌడ తెగలను ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్ నుండి తొలగించిన వారిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సమావేశంలో ఈ తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని కోరారు.విశాఖ ఏజెన్సీలో సుమారు 700 మంది మాతృభాష విద్యావాలంటీర్లు పనిచేస్తున్నారు. ఈ ఏడాది వారిని రెన్యువల్ చేయలేదు. గతేడాది బకాయి జీతాలు కూడా చెల్లించలేదు. దీనితో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార. రాష్ట్ర ప్రభుత్వం మాతృభాష విద్యా వాలంటీర్లను కొనసాగించకపోవడంతో తెలుగు మీడియం పాఠశాలల్లో కొత్తగా చేరిన కువి, కోదు, ఆదివాసీ, ఒరియా వంటి భాషలకు చెందిన 1, 2 తరగతుల విద్యార్థులు తెలుగు భాష అర్థం కాక విద్యను అభ్యసించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయులకు సైతం కష్టతరంగా మారుతుంది. అలాంటి పరిస్థితుల్లో విద్యార్థులకు వారి మాతృభాషలో అనువదిస్తే తప్ప అర్థం కాదు. ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి మాతృభాష విద్యాలంటీర్లను రెన్యువల్ చేయాలని, బకాయి జీతాలను చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని ఈ సమావేశంలో డిమాండ్ చేశారు. నాన్ షెడ్యుల్ ఆదివాసీ గ్రామాలను విఎంఆర్‌డిఎలో చేరుస్తూ జీవో 20ను 2021 మార్చి 23న విడుదల చేసింది. విఎంఆర్‌డిఎ పరిధి నుంచి షెడ్యూల్, నాన్‌షెడ్యూల్ గ్రామాలను తొలగించాలని కోరారు. ఆదివాసీ షెడ్యుల్ ప్రాంతాలలో కలపకుండా బయట వుండిపోయిన 805 నాన్ షెడ్యుల్ ఆదివాసీ గ్రామాలను గుర్తించి వాటిని షెడ్యుల్ ప్రాంతాలలో కలపమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ అప్పటి ఉమ్మడి రాష్ట్ర మంత్రివర్గం తేది 10-03-1976న నెం. 58/76, తీర్మానం ఆమోదించిందని ఆ తీర్మనం అమల్కౌ వుంటే నేడు ఈ గ్రామాలన్ని షెడ్యుల్ ఆదివాసీ గ్రాములుగా వుండేవి. 45 ఏళ్లుగా నాన్ షెడ్యుల్ ఆదివాసీలకు అన్యాయం జరుగుతూనే వుంది. షెడ్యుల్ ఏరియా గుర్తింపు లేని కారణంగానే ఆదివాసీలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, చట్టాలూ, రక్షణ వారు పొందలేపోతున్నారు. నాన్‌షెడ్యూల్ గ్రామాలను విఎంఆర్‌డిఎ పరిధిలో చేర్చితే వారి భూములను రియల్‌ఎస్టేట్ మాఫీయా యధేచ్ఛగా దోచుకుంటుం దన్నారు. కావున విఎంఆర్‌డిఎ పరిధి నుంచి నాన్‌షెడ్యూల్డ్ గ్రామాలను మినహా యించాలన్నారు.

## ప్రజాప్రతినిధులు, అధికారులు సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేయాలి

### పరవాడ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్



పరవాడ (విజయభాను న్యూస్) పరవాడ మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సహకారంతో పనిచేసి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ అన్నారు. పరవాడ మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి అధ్యక్షత వహించారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ఒక ప్రక్క సంక్షేమం, ఒక ప్రక్క అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో అన్నిరకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. సర్పంచులు, ప్రజాప్రతినిధులు తీసుకొనివచ్చిన సమస్యలను పరిస్కారానికి కృషి చేస్తారని అన్నారు. పరవాడ జెడ్.పి.టి.సి. పి.ఎస్.రాజు మాట్లాడుతూ గెలిచిన ఎంపీటీసీలు, సర్పంచులపై గ్రామస్తులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని గ్రామస్తుల ఆశలు నెరవేరాలంటే అధికారులు సహకరించాలని అన్నారు. పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు మాట్లాడుతూ పరవాడ పి.హెచ్.సి.లో 108 వాహనం ఏర్పాటు చెయ్యాలని అన్నారు. రాత్రివేళలో డాక్టర్లు అందుబాటులో ఉండడంలేదని అన్నారు. జనరల్ ఫీజిషన్, పిల్లల డాక్టర్ ను ఏర్పాటు చెయ్యాలని అన్నారు. పరవాడ ఎంపీటీసీ పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ ముత్యాలమ్మ పాలెంలో ఐస్ ప్లాంట్, కోల్డ్ స్టోరేజ్ లను ఏర్పాటు చెయ్యాలని అన్నారు. పరవడలో కల్యాణమండపం నిర్మించాలని అన్నారు. పరవాడ నుండి యలమంచిలి రోడ్డు రద్దీగా మారడంతో 4 లైన్ల రోడ్డు గా విస్తరించాలని కోరారు. వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు మాట్లాడుతూ సోమునాయుడుపాలెంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు మాట్లాడుతూ జలజీవన్ స్రవంతిలో పనులు ప్రారంభించాలని కోరారు. పాయకరావు బోనంగి బి.కల్పన మాట్లాడుతూ తమ గ్రామంలో రిపేర్ అయిన 6 బోర్లను బాగుచేయాలని అన్నారు.ఎమ్ పిడిఒ హేమసుందర్ రావు,అర్ డబ్లూయస్ ఎఇ షణ్ముఖ, హర్టికల్చెరర్ అఫీసుర్ రాధిక,వెటర్నీటీ డాక్టర్ రాంబాబు,ఎపిఎమ్ సాయి రమేష్, ఎమ్ ఇ ఒ సునీత,ఈఒఅర్ డి పద్మజ, సూపర్ డెంట్ కామేశ్వరావు, వ్యవ సాయ అదికారణి చంద్రావతి, సిపిడిఏ కుమారి, హౌసింగ్ ఎఇ రెడ్డి, అర్ ఇసియస్ ఎఇ శేషసాయి,అర్ ఐలు రామారావు, సత్తిబాబు, హస్టల్ వార్డెన్ నిర్మల తదితర అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## హెచ్ పీసీఎల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్

# నూతన అధ్యక్షులుగా మజ్జి సోమేశ్



ములగాడ (విజయభాను న్యూస్) హెచ్‌పీసీఎల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా మజ్జి సోమేశ్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. పారిశ్రామిక ప్రాంతం వైష్ణవి ఫంక్షన్ హాల్ లో హెచ్పిసిఎల్ (విశాఖ రిఫైనరీ) కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ కార్య వర్గ ఎన్నిక జరిగింది. న్యాయవాది రాంబాబు ఎన్నికల అధికారి గా వ్యవహ రించారు. సుమారు 229 మంది సభ్యులున్న అసోసియేషన్ లో 186 మంది సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఈ ఎన్నికలు సాయంత్రం నాలుగు గంటలకి ఫలితాలను వెల్లడించారు. ఈ ఫలితాల్లో నూతన అధ్యక్షులుగా మజ్జి సోమేష్, సంయుక్త కార్యదర్శిగా భోగ విల్లి కరుణాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా వేణు, ఉపాధ్యక్షులు గా శ్రీకాంత్, కోశాధికారిగా సత్యాల రవి ఎన్నిక అయ్యారని ఎన్నికల అధికారి న్యాయవాది రాంబాబు ప్రకటించారు. వీరి ఎన్నిక పట్ల పలువురు సభ్యులు, అభిమానులు కరతాల ధ్వనులతో ఆనందం వ్యక్తంచేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. శాలువా వేసి, పూలదండలు వేసి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా...

నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మజ్జి సోమేష్ మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఎం అప్పారావు, కాకి పోలి రెడ్డి, ఎస్.రమణ, కృష్ణ, రామారావు, అప్పల రెడ్డి, మహేష్,బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఓటీఎస్ రద్దు చేయాలని వినతిపత్రం



భీమునిపట్నం (విజయభాను న్యూస్): ఒటిఎస్ కు వ్యతిరేకంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు సోమవారం స్థానిక జోనల్ కార్యాలయంలో ఉన్న జోనల్ కమీషనర్ ఎస్. వెంకటరమణ కు,ఎమ్డీఓ కార్యాలయంలో ఎంపిడిఓ కె. వెంకటరమణ కు భీమిలి నియోజకవర్గ టిడిపీ ఇన్ ఛార్జ్ కోరాడ రాజబాబు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ముందుగా సి.ఎం డౌన్ డౌన్, ఒటిఎస్ ను రద్దు చేయాలని నినాదాలు చేస్తూ భీమునిపట్నం లో ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ జగన్ రెడ్డి వికృత శ్రేష్టల ప్రతిపలమే నేడు పేదల నుండి రాష్ట్ర ప్రభుత్వం ఓటీఎస్ రూపంలో వసూళ్లకు పాల్పడుతున్నారనీ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఎన్.టి రామా రావు ముఖ్యమంత్రి అయిన తరువాత మొదటిసారిగా పేదలకు పక్కా గృహాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారనీ, అప్పటినుండి ఇప్పటి వరకు ఎన్నో ప్రభుత్వాలు, ఎందరో ముఖ్యమంత్రులు హౌసింగ్ స్కీం ద్వారా పేదలకు ఇళ్లను మంజూరు చేశారనీ అన్నారు. రాష్ట్ర కార్యదర్శి, భీమునిపట్నం డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గంటానూకరాజు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా వైకాపా ప్రభుత్వం ఇలాంటి దుశ్చర్య కు పాల్లుపడు తుందనీ, ఇలాంటి దుశ్చర్యను టీడీపీ పార్టీ మొదటినుండి వ్యతిరేకిస్తూ.. పేదల పక్షాన నిలబడిందనీ చెప్పారు.

ఒటిఎస్ ను రద్దు చెయాలనీ, సి.ఎం కు చేతకాకపోతే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి, భీమిలి రూరల్ అధ్యక్షులు డిఏఎన్ రాజు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి వికృత శ్రేష్టలకు పాలపడు తున్నారని అన్నారు. సంక్షేమం వేపకాయ అంత ఉంటే ప్రజలపై భారం తాటికాయ అంత వేస్తున్నారని అన్నారు. అభివృద్ధి లేక, ప్రజలకు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం తెస్తున్న కొత్త జీవో ల కారణంగా ప్రజల నెత్తిన గుదిబండలా భారం వేస్తున్నారని విమర్శించారు.

ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల క్షేమం కోరాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో టి డి పి సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గోడి అరుణ, తగరపువలస డివిజన్ అద్యక్షులు తమ్మిన సూరి బాబు, 2వ వార్డు అద్యక్షులు బడికంతం నీలకంతం, 4వ వార్డు అద్యక్షులు పాసి నర్సింగరావు, అనిల్ ప్రసాద్, నాయకులు చురకల రమణ, పిట్టా సురేష్, పిట్టా వెంకట రావు, కాసరపు. నాగరాజు, పెంటపల్లి .యోగేశ్వరరావు, కనకల అప్పలనాయుడు, కొక్కిరి అప్పన్న, వాడమొదలు సత్యారావు, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, పైడిపల్లి నర్సింగరావు, వియ్యపు పోతురాజు, కంచెర్ల కామేష్, షేక్ అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

### 39వవార్డులో కొల్లి సింహాచలం అధ్యక్షతన

# ఘనంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి వేడుకలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్): సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు సోమవారం ఉదయం 39వ వార్డు, లక్ష్మి టాకీస్ జంక్షన్ లో ఘనంగా జరిగాయి. 39వ వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జి కొల్లి సింహాచలం అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ముందుగా స్వర్గీయ వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ జన్మదినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ సుధాకర్ చేతుల మీదుగా భారీ కేక్ ను కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. అనంతరం సుధాకర్, కొల్లి సింహాచలం, మాజీ కార్పొరేటర్ కదిరి అప్పారావు, సౌత్ వైఎస్సార్సీపీ మైనార్టీ ఇంచార్జ్ ముజీబ్ ఖాన్ చేతుల మీదుగా మహిళలకు చీరలు, పళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ వార్డు మహిళా అధ్యక్షురాలు మాధురి, వైస్సార్సీపీ నాయకులు తిత్తి కృష్ణ, బాబ్జి, కమల్, సతీష్, ఎరికి నాయుడు, మామ, ఆది, ఇబ్రహీం, అనిల్, హరి తదితరులు పాల్గొన్నారు.



## అన్నంతో శివుడికి అభిషేకం

మాకవరపాలెం (విజయభాను న్యూస్):మాకవరపాలెం మండలం పైడిపాల సెంటర్‌లో ఉన్న వామలింగేశ్వర దేవాలయంలో సోమవారం శివునికి అన్నంతో అభిషేకం చేశారు. ఈ అభిషేక కార్యక్రమానికి భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలకు భారంగా ఉన్నా ఓటిఎస్ ను వెంటనే రద్దు చేయావల్సిందే

### డుంబ్రిగుడ లో ర్యాలీ ఎంపిడిఓ కి వినతి పత్రం

### - మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌లి



పాడేరు (విజయభాను న్యూస్) : డుంబ్రిగుడ మండలం ఓ.టి.ఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ డుంబ్రిగుడ మండల కేంద్రము లో టీడీపీ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు అధ్యక్షతన ఓ టి ఎస్ విధానం రద్దు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు అనంతరం ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా అనంతరము ఎంపిడిఓ గారికి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకూ భారంగా మారిన ఓ టి ఎస్ విధానం రద్దు చేయాలని ప్రజలకు ప్రభుత్వం చేయుతగా ఉండాలన్న ఉద్దేశంతో ప్రజా సంక్షేమం కోసం నాటి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు ఇల్లు లేని పేద ప్రజలు ఏ ఒక్కరూ ఉండకుడాదాని 1983వ సం. లో పేద ప్రజలకు పక్క గృహాలు ఇచ్చి ఆదుకున్నది తెలుగుదేశం ప్రభుత్వం ఆ తరవాత అనేక ముఖ్యమంత్రులు మారారు వాళ్ళు కూడా పేద ప్రజలకు ఇళ్లలు ఇచ్చారు 2011వ సం కి ముందు ఇళ్ల కట్టుకున్న ప్రతి పేద వారికీ వన్ టైమ్ సెటిల్మెంట్ పేరుతో నిలువ దోపిడీ చేస్తున్నారని ప్రభుత్వం ఉన్నది ప్రజల కోసం తప్ప ప్రజలకు భారంగా మారకూడదాని వెంటనే ఓటిఎస్ విధానం రద్దు చేస్తున్నామని ప్రకటన చేయాలని ఓటిఎస్ విధానంను లేదా ప్రజలేవ్వరు కట్ట వలసిన అవసరం లేదనీ ఓటిఎస్ విధానంను రద్దు చేయకపోతే పెద్ద ఉద్యమం తప్పదాన్ని ప్రభుత్వాన్ని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కోశ అధికారి వంతల నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,మాజీ ఎంపిపి కొర్ర దన్నేరావు,మాజీ సర్పంచ్ కూడ వెంకటరావు, కొర్ర ఆనందరావు, పి ఎ సి ఎస్ మాజీ డైరెక్టర్ భాస్కరరావు, టీడిపి సీనియర్ నాయకులు కంబిడి సుబ్బారావు, మంద్యగురు స్వామి, మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచ్ లు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### అవార్డుల కోసం అన్ని గ్రామాలను

# ఓడీఎఫ్ గా ప్రకటించడం దారుణం

- డిఎల్‌పిఓ తో మొండికండి లో అంగన్వాడు కేంద్రాన్ని సందర్శించిన ఎంపీపీ సుర్ల రాజేశ్వరి
- నేటికీ గ్రామాల్లో కొనసాగుతున్న బహిరంగ మలవిసర్జన ఆచారం
- ఆర్‌డిఓఆర్ గోవిందరావు ఆదేశాలతో కదలి వెళ్ళిన యంత్రాంగం



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) (విజయభాను న్యూస్): "అశుద్ధ దుర్వాసనతో బాల్య సహవాసం" అనే పేరుతో వెలువడిన కథనానికి నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్ గోవిందరావు చలించిపోయారు. దీనికి సంబంధించి తక్షణమే క్షేత్రస్థాయికి వెళ్లి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దీంతో సోమవారం గ్రీవెన్స్ అనంతరం అధికారులు గ్రామం కి వెళ్లారు.మొండికండి అంగన్వాడీ కేంద్రం పై ఆర్డీవో గోవిందరావు ఆదేశా లతో దృష్టిసారించిన అధికారులు. గతంలో ఓడిఎఫ్ గా గ్రామాన్ని ప్రకటిం చినప్పటికీ నేటికీ అక్కడ బహిరంగ మలవిసర్జన జరుగుతుందని గుర్తిం చారు. పంచాయతీ, సచి వాలయం సిబ్బంది పై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డి ఎల్ పి ఓ, ఆర్ శిరీష రాణి, సి డి పి ఓ జి వి రమణ, మండల పరిషత్తు పరిపాలన అధికారి రమణబాబు, ఎంపీపీ సుర్ల రాజేశ్వరి తదితరులు స్థానిక సచివాలయం కార్యదర్శి సుదీప్ తో కలసి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్వాడి కేంద్రం చుట్టూ ఉన్న ప్రాంతంలో స్థానికంగా ఉన్న కొంతమంది బహిరంగ మలవిసర్జనకు వినియోగించడాన్ని బట్టి అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని కిటికీలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. తలుపులు ద్వారబంధాలు పుచ్చి పోయాయి. వర్షం పడినప్పుడు కేంద్రం కారు తోందని స్థానికంగా ఉన్న అంగన్వాడీ ఆయా రమణమ్మ అధికారులకు తెలిపింది. స్థానికంగా ఉన్న మహిళా సంరక్షణ అధికారి సచివాలయం నుండి ఇప్పటివరకు ఉన్నతాధికారులకు ఈ విషయం తెలియ చేయకపోవడం వలన ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు.నేటికీ బహిరంగ మలవిసర్జన జరుగుతుంది, అప్పట్లో గ్రామంలో ఓడిఎఫ్ ఎలా ప్రకటించారనీ, గతంలో హడావడిగా అవార్డులకోసం ప్రకటించడం వల్లనే నేటికీ బహిరంగంగా మలవిసర్జన జరుగుతోందని ఎంపీపీ సుర్ల రాజేశ్వరి అన్నారు.ఇలా రోడ్లు పాడుచేస్థున్నటువంటి వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అవసరమైతే నిలిపివేయాలని డి ఎల్ పి ఓ స్థానికంగా ఉన్న సచివాలయ కార్యదర్శి కి ఆదేశాలు ఇచ్చారు. కేంద్ర నిర్వహణ బాగానే ఉన్నప్పటికీ, అశుద్ధ దుర్వాసనతో బాల్య సహవాసాన్ని జీర్ణించుకోలేని స్థానిక ఆర్డీవో గోవిందరావు తక్షణమే పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.జేఈ నర్సింగరావు సందర్శించి భవనాన్ని పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయాలని కోరారు.కార్యక్రమంలో..యరకన్నపాలెం ఉప సర్పంచ్ చంద్రశేఖర్, ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.కేంద్రం చుట్టూ పరిశరాలను పరిశుభ్రంగా ఉంచారు.



# ఓటియస్ రద్దు చేయాలి

### మండల టీడీపీ నాయకులు




సబ్బవరం (విజయభాను న్యూస్) : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు మండల కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద సోమవారం ఉదయం టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు నిరసన గళం వినిపించారు. ముందుగా స్వర్గీయ ఎన్టీ రామారావు కి మండల టిడిపి నాయకులు గండి రవికుమార్ ,గండి దేముడుబాబు, మిడతాడ మహాలక్ష్మి నాయుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ ఓ టి ఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఓ టి ఎస్ రద్దు చేయకపోతే ఓటి యస్ కట్టొద్దు అని పిలుపునిచ్చారు. మా పార్టీ అధికారంలోకి వస్తే ఉచితంగా పేదలందరికీ రిజిస్ట్రేషన్ చేసి ఉచితంగా పట్టాలు అందజేస్తామన్నారు . జగన్ ప్రభుత్వం పేదల మెడలకు ఉరితాల్లు బిగిస్తుందని ఆరోపించారు. స్వేచ్ఛగా ప్రజలను జీవించకుండా చేస్తున్నారని అన్నారు. మేము అధికారంలోకి రాగానే ఓ టి ఎస్ రద్దు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. చంద్రన్న పథకం నీ ఇల్లు నీకే సొంతం అన్నారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఓ టి ఎస్ రద్దు చేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీగా ఎంపీడీవో కార్యాలయం దగ్గరకు వెళ్లి ఎంపీడీవో రమేష్ నాయుడు కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, టిడిపి సీనియర్ నేతలు భరణి కాన సాయినాథ్ రావు (బాబురావు), కోటాన అప్పారావు, గండి దేముడు బాబు, గవర అప్పారావు, పళ్ళా తాతారావు, కోరాడ శ్రీనివాసరావు, కోన సోమేశ్వరరావు, ఎంపిటీసీలు, సర్పంచులు , టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రత్నగిరి పై విజిలెన్స్ దాడులు





అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పు గోదావరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం సత్యదేవుని ఆలయంపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. దీనితో సత్యదేవుని సన్నిధిలోని భారీ స్థాయిలో జరుగుతున్న అక్రమాలు బయట పడుతున్నాయి. దేవాదాయంలో అవకతవకలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదంటూ. ఏకంగా ఆలయ పాలక మండలి సభ్యులు విజిలెన్స్ అధికారులకు పిర్యాదు చేశారు ఈ మేరకు విజిలెన్స్ అధికారులు అన్నవరం కొండపై సంబంధిత కార్యాలయాల్లో తనిఖీలు చేపట్టారు.. విజిలెన్స్ డిఏస్పీ పి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో 6గురు సిబ్బంది కలిసి రికార్డులను పరిశీలించారు. రెండు రోజుల పాటు ఈ తనిఖీలు చేపట్టనున్నట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు... దేవస్థానానికి ఆదాయం వచ్చే విభాగాల్లోనూ కీలకమైన విభాగాల్లోనూ లీజు లకు సంబంధించి ఏటా 10 కోట్ల పైబడి ఆదాయం సమకూరుతుంది.

అయితే ఈ విభాగాల్లో గత దశాబ్ద కాలం నుండి కోట్ల రూపాయలు బకాయిలు పేరుకుపోయిన అధి కారులు మాముళ్ల మత్తులో పట్టించుకోవడంలేదు. మరో ప్రక్క నిబంధనలు కు విరుద్ధంగా టెండర్లు నిర్వహించడం, అద్దె వసూళ్ల విషయంలో వ్యాపారులకు ఆసరాగా ఉంటూ దేవు నికి శఠగోపం పెట్టడంపై విజిలెన్స్ విచారణ కొనసాగుతుంది. ఇటీవల జరిగిన అక్రమ ప్రొమోషన్లపై కూడా విచారణ జరుపు తుంది. ఎలక్ట్రికల్ విభాగంలో కోనుగోళ్లతో మొత్తం 27 అంశాలపై దర్యాప్తు చేస్తున్నారు.

# స్విమ్మింగ్ పోటీలలో స్వర్ణం సాధించిన అవంతి ఇంజనీరింగ్ విద్యార్థి



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : ఈ నెల 15న విజయవాడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జె.ఎన్. టి. యు. కె కాకినాడ అంతర్ కళాశాలల స్విమ్మింగ్ పోటీలలో తగరపువలస అవంతి ఇంజనీరింగ్ విద్యార్థి ఎన్. సుమంత్ రెడ్డి వంద మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ లో స్వర్ణం, 50 మీటర్లులో రజితం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ .ఎన్. వి గణేష్ తెలిపారు. కాగా ఈనెల 22 నుంచి 26 వరకు ఒడిస్సాలో కిస్ యూనివర్సిటీ లో జరగబోయే ఆల్ ఇండియా యూనివర్సిటీ స్విమ్మింగ్ పోటీలలో పాల్గొంటున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగాఅవంతి విద్యాసంస్థలు చైర్మన్ ముత్తెంశెట్టి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఎస్.ఎన్.వి గణేష్, అర్జునరావు,డైరెక్టర్ చంద్రశేఖర్, పరిపాలనాధికారి సంతోష్,ఫిజికల్ డైరెక్టర్స్ చంద్రశేఖర్, రాజారావు, స్వాతి తదితరులు సుమంత్ రెడ్డిని అభినందించారు.

## వైయస్ కప్ క్రికెట్ టోర్నమెంట్ మైదానంలో

# ఘనంగా వైయస్ జన్మదిన వేడుకలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : వైయస్.జగన్ జన్మదినములో భాగంగా వైయస్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌కు, 29వ మాజీ ప్రెసిడెంట్ & రాష్ట్ర కార్యదర్శి యువజన విభాగం మన్యాల శ్రీనివాస్ మరియు రాష్ట్ర నాగావంశం కార్పొరేషన్ డైరెక్టర్ కనకల ఈశ్వర్ ద్వారా క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులుకు ఆల్ ది బెస్ట్ చెబుతూ మైదానం లో క్రీడాకారుల సమక్షంలో జగన్ అన్న జన్మదిన వేడుకలులో భాగంగా కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. డేరింగ్ & డాషింగ్ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనరిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్‌లి చైర్మన్ డా.బొల్లవరపు జాన్ వెస్లీపాల్గొన్నారు. రాష్ట్ర స్వచ్ఛంధ్రప్రదేశ్ డైరెక్టర్ నీలాపు లక్ష్మి, 29వ వార్డు సీనియర్ నాయకులు అరుగుల రాజకుమార్, బొట్ట రాము,అక్కిరెడ్డి రామకృష్ణ, బొట్ట మల్లి, గొలగాని శివ, మజ్జి అప్పలరాజు, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# నేడు సీఎం జగనన్న పుట్టినరోజు వేడుకలను జయప్రదం చేయండి

## నాయకులు, కార్యకర్తలుకు బొద్దపు చిన్నారావు పిలుపు



పరవాడ (విజయభాను న్యూస్): నేడు ఉదయం 08:30 గంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా పరవాడ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కేక్ కటింగ్ జరుగును అని పరవాడ వైసిపి మండలపార్టీ అద్యక్షులు బొద్దపు చిన్నారావు తెలిపారు.ఈకార్యక్రమంలో ముందుగా పరవాడ సంతబయలు వద్ద గల మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్.రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తామనీ అన్నారు. కావున మండలం లో గల సర్పంచ్ లు, ఎం.పి.టి.సి లు, వై.సి.పి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ తప్పకుండా హజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదంచేయాలానీ బొద్దపు చిన్నారావు కోరారు.

# వాగులలో ఇసుక తరలించే నాటు బండ్లకు అనుమతి ఇవ్వాలి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

గొలుగొండ (విజయభాను న్యూస్) వాగులలో ఇసుక తరలించే నాటు బండ్లకు పర్మిషన్ ఇవ్వాలని నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర డిమాండ్ చేశారు. సోమవారం సూర్యచంద్ర అధ్యక్షతన గొలుగొండ నాయకుల సమక్షంలో గొలుగొండ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టరు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలో ఉన్న మిగతా మండలాల్లో ఇసుక రవాణా చేస్తున్న నాటు బండ్లను అధికారులు ఇబ్బంది పెడుతుంటే నెలల క్రితం స్థానిక ఎమ్మెల్యే విశాఖ కలెక్టర్‌ను కలిసి నాటు బండ్లతో ఇసుక రవాణా చేసే విధంగా కొన్ని సచివాలయాల్లో టోకెన్స్ ఇచ్చే విధంగా ఏర్పాటు చేసి రవాణాకు ఇబ్బంది లేకుండా చేశారని, కానీ గొలుగొండ మండలంలో నాటు బండ్లతో ఇసుక రవాణా చేసేవారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. దీని గురించి తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని తహశీల్దార్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సమస్య 15 రోజుల్లోగా పరిష్కరించకపోతే నాటుబండ్లపై జీవించే వారితో పెద్ద ఎత్తున జనసేన తరపున ఆందోళన చేస్తామని తెలియజేశారు. గొలుగొండ నాయకులు రేగుపండ్ల శివ, గండం దొరబాబు, దుంపలపూడి శివ, సహదేవుడు మాట్లాడుతూ మండలంలో భవన నిర్మాణంపై ఆధారపడి ఉండే సుమారు ఎనిమిది వేల మంది అర్ధాకలితో అలమటిస్తున్న పరిస్థితి ఉందన్నారు. కావున తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం గ్రామీణ అధ్యక్షుడు వూడి చక్రవర్తి, గొలుగొండ మండలం నాయకులు రేగుపండ్ల శివ, గండం దొరబాబు, సహదేవుడు, దుంపల పూడి శివ, వాసం వెంకటేష్, మల్లాడి శ్రీను, పాతాళ శివ, గొర్రెపాటి లోవబాబు, బండారు శ్రీనివాస్, గడ్డం వెంకట రమణ, గడ్డం నాగార్జున, మణికంఠ, దాసరి మణికంఠ దాసరి మురళి, గుమ్మడి నానాజీ, గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాశీపురంలో మండల టీడీపీ సమావేశం



దేవరాపల్లి (విజయభాను న్యూస్) : మండలంలోని కాశీపురం గ్రామంలో నేడు (మంగళవారం) తెలుగుదేశం పార్టీ మండల ఆత్మీయ సమావేశం జరుగుతుందని మండల టీడీపీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి సుధాకర్ తెలిపారు.సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు.

దేవరాపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో ఆత్మీయ సమావేశం (పిక్నిక్) ఏర్పాటు చేయడమైనదన్నారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిలుగా మాడుగుల మాజీ శాసనసభ్యులు గావిరెడ్డి రామానాయుడు తదితర, మండల నాయకులు హాజరు కానున్నారన్నారు. అన్ని గ్రామాల సర్పంచ్ లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన వలసినదిగా టీడీపీ మండల అధ్యక్షుడు సూర్యనారాయణ కోరారు.

# స్పందనలో జోన్ 2 కు 7 వినతులు

మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ జోన్ 2 జివిఎంసి కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం సందర్భంగా 7 వినతులు అందాయని జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము తెలిపారు వాటిలో ఇంజనీరింగ్ వర్క్స్ 3, టౌన్ ప్లానింగ్ కు 3, ఇంజనీరింగ్ విద్యుత్ ఒకటి అందాయని వాటిని సంబందిత విభాగాల అధికారులకు పంపించి చర్యలు తీసుకోనున్నట్లు జోనల్ కమీషనర్ తెలిపారు, ఈకార్యక్రమంలో పబ్లిక్ హెల్త్, వాటర్ సప్లై, ఎలెక్ట్రికల్, రెవిన్యూ, యూసిడి, వార్డ్ ప్రేత్యేక అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ 1వస్థాయి సభ్యునిగా పి.యస్ .రాజు నియమాకం

### ఎమ్మెల్యే అధీప్‌రాజ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పియస్ రాజు



పరవాడ (విజయభాను న్యూస్) : జిల్లాపరిషత్ లో జరిగిన స్థాయిసంఘాల ఎన్నికల్లో 1వ స్థాయిసంఘం సభ్యునిగా పరవాడ జెడ్.పి. టి.సి సభ్యులుపి.ఎస్ రాజు ఎన్నికయ్యారు. ఈ 1వ స్థాయిసంఘంలో జిల్లాపరిషత్ యొక్క ఆర్థిక విభాగం లోని అంశాలపై చర్చలు,నిర్ణయాలు తీసుకుంటుంది..ఈ ఆర్థిక స్థాయిసంఘం చైర్మెన్ గా జిల్లాపరిషత్ చైర్మన్ సుభద్ర , సభ్యులుగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి,ఎమ్మెల్యేలుగుడివాడ అమర్నాథ్ ,,ధర్మశ్రీ ,పెట్ల ఉమాశంకర్ గణేష్ , యూ.వి.రమణ మూర్తి రాజు ,గొల్ల బాబురావు మరో ముగ్గురు జెడ్పిటిసి లు వుంటారు అన్నారు..ఈ సందర్భంగా పి.ఎస్ రాజు మాట్లాడుతూ జిల్లాపరిషత్ లోని అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఆర్థిక విభాగం స్థాయిసంఘంలో సభ్యునిగా స్థానం కల్పించడం ఆనందంగా ఉందని,రెట్టింపు భాద్యత మరియు వుత్సాహంతో పనిచేస్తానని తనకు ఈ అవకాశం కల్పించిన పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ కి ధన్యవాదాలు తెలియపర్చారు..జిల్లా పరిషత్ సర్వసభ్యసమావేశం లో వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష సందర్భంగా పి.ఎస్.రాజు మాట్లాడుతూ పరవాడ పి.హెచ్.సి లో అదనంగా ఒక గైనికాలజిస్ట్, చిల్డ్రన్ స్పెషలిస్ట్ పోస్టులు మంజూరు చేయాలని మరియు మండల కేంద్రం పరవాడ లో శాస్వత ప్రాతిపదికన ఒక 108 వాహనము మంజూరు చేయాలని మంత్రి వర్యులు శ్రీ అవంతి శ్రీనివాస్ గారిని,జెడ్.పి. చైర్మన్ జల్లిపల్లి సుభద్ర ని కోరారు..సమావేశానికి పరవాడ ఎం.పి.పి పైల వెంకట పద్మ లక్ష్మీ హాజరయ్యారు.

## అరకువేలి కాంగ్రెస్ పార్టీ మండల మహిళ ఉప అధ్యక్షురాలుగా గుంజిడి గేనమ్మ

అరకులోయ (విజయభాను న్యూస్) : అరకువేలి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీ విస్తరణ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికై, కాంగ్రెస్ పార్టీలో నూతన చేరికలు నియామకాలు చేస్తున్న సందర్భంగా సోమవారం ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరకు పార్లమెంట్ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ పి శాంతకుమారి.విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు అరకు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీలో నూతన చేరికలు నియామకాలు చేస్తున్నమానరు ఈక్రమం లో భాగంగా సోమవారం అరకువేలి మండలం మాడగడ పంచాయతీ మాడగడ గ్రామానికి చెందిన గుంజిడి గేనమ్మ,భర్త గుంజిడి సుబ్బారావు ను అరకువేలి కాంగ్రెస్ పార్టీ మండల మహిళ ఉపాధ్యక్షురాలిగా నియామకంచేయడం జరిగినదనీ కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుండి మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీవ్రంగా కృషి చేస్తున్నారని మండలం నుండి పంచాయతీ గ్రామాల స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గిరిజన ప్రజల సమస్యలను పరిష్కారం చేసే దిశగా రాబోయే రోజుల్లో పాటుపడతారని పని చేస్తారని నమ్మకంతో ఈమెకు ఎంపిక చేసినట్లు ఆమె పేర్కొన్నారు. కాం గ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు

## టమాటా రైతును వెంటాడుతున్న తెగుళ్లు



మాకవరపాలెం : టమాటా రైతులను తెగుళ్ల వెంటాడుతున్నాయి. మండలంలో రైతులు అధికంగా టమాటా సాగు చేస్తున్నారు. అయితే ప్రస్తుతం ఈ పంటకు అగ్గి తెగులు, పుచ్చు తెగులు సోకడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ తెగుళ్లతో కుళ్లిన టమాటాలను గుట్టలుగుట్టలుగా పారేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.


## కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఆధ్వర్యంలో

# ఉచిత మెడికల్ క్యాంపు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక చిన్న బజార్ లో ఉచిత హొమియో మెడికల్ క్యాంపు నిర్వహించారు. మెడికల్ క్యాంపు లో 115 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితముగా హొమియో మందులు అందజేశామని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలిపారు. డాక్టర్ లు టి. జగన్నాధ రావు, టి. జె మోహన్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ ప్రతినిధులు కేఎస్ఎన్ మూర్తి, కె.చంద్రశేఖర్, కే.వి.భానోజిరావు, కె.శ్రీనివాసరావు, మరియు ఫౌండేషన్ సభ్యులు గంధ రాము, అశోక్, వి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పై మంత్రి కి వినతిపత్రం అందజేసిన గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ ఫెడరేషన్ కమిటీ



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ ఫెడరేషన్ కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాస్ ని మర్యాదపూర్వకం గా కలిసి తమ సమస్యలు పై వినతిపత్రం అందజేశారు. విశాఖపట్నం లో అర్బన్, రూరల్ లో అన్ని డిపార్ట్మెంట్ లు వారికి 2 సంవత్సరాలు ప్రొబషన్ పూర్తి అయినవారికి ప్రొబషన్ ప్రక్రియ వేగవంతం చేయాలనీ తదితర అంశాలను వినతి పత్రం లో విన్నవించారు. ఈ సంద ర్భంగా మంత్రి సాను కూలంగా స్పందించి సకాలంలో సమస్యలు పరిష్కారం చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ పి. వి కిరణ్ కుమార్, జిల్లా కార్యవర్గం పి. జె గణేష్ కుమార్, బి. అశోక్ కుమార్, శ్యామలరావు, సురేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన బీజేపీ నాయకులు



కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం శరభన్నపాలెం గ్రామానికి చెందిన రీమల సన్యాసిరావు ఇల్లు విద్యుదాఘతానికి గురై పూర్తిగా దగ్ధమైంది. ఆస్తి నష్టం భారీగా వాటిల్లింది. దీంతో బిజెపి నాయకులతో ఈ ఘటన స్థలానికి చేరుకుని బాధితులకు అండగా ఉంటామని బిజెపి నాయకులు భరోసా ఇవ్వడం జరిగింది. సంబంధిత తహశీల్దార్, సబ్ కలెక్టర్ అధికారులతో మాట్లాడి బాధితులకు ఇల్లు నిర్మాణం చేసే ప్రయత్నం చేస్తామని ఆయా కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొయ్యూరు మండల అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు, బిజెపి గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రీమల చందర్రావు, అరకు జిల్లా ప్రధాన కార్యదర్శి అరిమెల రాజు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అర్జున్‌రెడ్డి, బిజెపి మండల నాయకులు సంపరి శివకుమార్, సీదరి శోభన్ బాబు పాల్గొన్నారు.

# పరిషత్ స్థాయి సంఘం సభ్యులుగా నర్మాల కుమార్



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ స్థాయి సంఘం సభ్యులుగా జిల్లా పరిషత్ కో ఆప్షన్ జడ్పీటిసీ నర్మాల కుమార్ నియమితులయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు కు , మాజీ డీసీసీబి చైర్మన్ యు సుకుమార్ వర్మ కు , జడ్పీ చైర్మన్ సుభద్రకు కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా స్థాయి సంఘం సభ్యులుగా నియమితులైన కో ఆప్షన్ జడ్పీటిసీ నర్మాల కుమార్ ను పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



ములగాడ (విజయభాను న్యూస్): మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని 58వ వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, టౌన్ ప్లానింగ్ కమిటీ చైర్మన్ గులిగిందాల లావణ్య తెలిపారు. వార్డ్ లో సోమవారం నిర్వహించిన మహిళ సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి మహిళలకు అందిస్తున్న పథకాలు వెనియోగించు కోవాలని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. అనంతరం ఆమెను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం సిఓ తులసి, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు విశాఖ పోర్ట్ ట్రస్ట్ సందర్శన

## సాదరంగా ఆహ్వానం పలికి ఘనంగా సన్మానించిన పోర్ట్ చైర్మన్ విశాఖపట్నం





(విజయభాను న్యూస్) : జాతీయ సఫాయి కర్మచారీ కమీషన్ సభ్యులు డా పిపి వావా సోమవారం విశాఖపట్నం పోర్టు ట్రస్టులో పర్యటించారు. సఫాయి కర్మచారి జాతీయ కమీషన్ సభ్యులు వావా కు పోర్టు చైర్మన్ కె రామమోహనరావు సాదర స్వాగతం పలికారు. పోర్టు పరిపాలనా భవనంలో సభ్యులు పోర్టు చైర్మన్ మరియు ఉన్న తాధికారులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా పోర్టులోని మౌలిక వసతులు, ఎగుమతులు , దిగుమతులకు ఉన్న అవకాశాలను వారికి వివరించారు. పోర్టు లో ఆధునికీకరణ, యాంత్రీకరణ అంశాలను, 100 శాతం సోలార్ విద్యుత్తు వినియోగిస్తున్న తీరును వారికి తెలియజేశారు. పోర్టు అంతర్గత అవసరాలకోసం వినియోగిస్తున్న నీటిశుద్ధి ప్రక్రియను వివరించారు. పెట్టుబడి అవకాశాలు, ఎగుమతులు, దిగుమతుల మెరుగుదలకు సంబంధించి అందుబాటులో ఉన్న అంశాలను చైర్మన్ వారికి వివరించారు. అలాగే గడిచిన నాలుగేళ్లుగా పరిశుభ్రతలో విశాఖపట్నం పోర్టు రెండవ స్థానంలో నిలుస్తున్ అంశాన్ని సఫాయి కర్మచారి కమీషన్ సభ్యుని దృష్టికి తీసుకువచ్చారు.

అనంతరం పారిశుధ్య కార్మికుల కోసం పోర్టులో చేపడుతున్న కార్యకలాపాలను గురించి సభాయి కర్మచారి కమీషన్ సభ్యుడు పోర్టు ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. వారి కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను పోర్టు అధికారులు వివరించారు.

పోర్టు లో చేపడుతున్న కార్యకలాపాలు పోర్టులో జరుగుతున్న అభివృద్ధి పనులపై గౌరవనీయులైన సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. అధికారులు చేపడుతున్న కార్యకలాపాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోర్టు డెప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దుబె, పోర్ట్ ట్రస్ట్ సెక్రటరీ టి.వేణుగోపాల్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు సోమవారం ఉదయం 33వ వార్డులో ఘనంగా జరిగాయి. 33వ వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జి పచ్చిరపల్లి రాము అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ముందుగా స్వర్గీయ వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ జన్మదినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ సుధాకర్ చేతుల మీదుగా భారీ కేక్ ను కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. అనంతరం సుధాకర్, మాజీ కార్పొరేటర్ పచ్చిరపల్లి లక్ష్మి చేతుల మీదుగా మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

# 39వ వార్డులో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు



పూర్ణామార్కెట్ (విజయభాను న్యూస్) : సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు సోమవారం ఉదయం 39వ వార్డు, లక్ష్మి టాకీస్ జంక్షన్ లో ఘనంగా జరిగాయి. 39వ వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జి కొల్లి సింహాచలం అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ముందుగా స్వర్గీయ వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఈ జన్మదినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ సుధాకర్ చేతుల మీదుగా భారీ కేక్ ను కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. అనంతరం సుధాకర్, కొల్లి సింహాచలం, మాజీ కార్పొరేటర్ కదిరి అప్పారావు, సౌత్ వైఎస్సార్సీపీ మైనార్టీ ఇంచార్జ్ ముజీబ్ ఖాన్ చేతుల మీదుగా మహిళలకు చీరలు, పళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ వార్డు మహిళా అధ్యక్షురాలు మాధురి, వైస్సార్సీపీ నాయకులు తిత్తి కృష్ణ, బాబ్జి, కమల్, సతీష్, ఎరికి నాయుడు, మామ, ఆది, ఇబ్రహీం, అనిల్, హరి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త నుంచి కార్పొరేటర్ స్థాయికి ఎదిగిన గంకల

- సేవా కార్యక్రమాలు తోనే ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించిన గంకల
- విశాఖ కార్పొరేషన్లో భాజపా జెండా ఎగరవేసిన ధీరుడు
- భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా గంకల అప్పారావు నియామకం
- గంకలకు ఉత్తర్వు పత్రాలు అందజేసిన భాజపా నగర అధ్యక్షుడు రవీంద్ర, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : భారతీయ జనతా పార్టీలో సామాన్య కార్యకర్త స్థాయి నుండి పార్టీ కోసం పని చేస్తూ అంచలంచలుగా ఎదిగి మహానగర కార్పొరేటర్ స్థాయికి చేరుకున్న వ్యక్తి గంకల అప్పారావు అని మాజీ ఎమ్మెల్యే పి విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా గంకల అప్పారావు ను నియమిస్తూ విశాఖ బీజేపీ పార్లమెంట్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ మేడపాటి రవీంద్ర ఉత్తర్వులు జారీ చేసారు.

ఈ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు,బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విష్ణు కుమార్ రాజు,విశాఖ బీజేపీ పార్లమెంట్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ మేడపాటి రవీంద్ర చేతుల మీదుగా సోమవారం గంకల అప్పారావు కు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ కార్యకర్త నుంచి నాయకుడు గా ఎదిగి జీవీఎంసీ కార్పొరేషన్ ఎన్నికలలో తనదైన శైలిలో వ్యవహరించి 48వ వార్డ్ కార్పొరేటర్ స్థానం కైవసం చేసుకోవడంలో గంకల అప్పారావు సేవా కార్యక్రమాలు కీలకమని చెప్పడంలో ఆశ్చర్యం లేదని అన్నారు.కింది స్థాయి నుంచి ప్రజలు కష్టాలను తెలుసుకొని 'గుడ్ మార్నింగ్ గంకల' అనే కార్యక్రమంతో వార్డ్ ప్రజలు సమస్యలు తీర్చడం అనే ఆలోచన నాయకుని నిదర్శనం అని కొనియాడారు.రవీంద్ర కుమార్ మాట్లాడుతూ జీవీఎంసీ కౌన్సిల్ లో బీజేపీ ఫ్లోర్ లీడర్ గా గంకల గళం అద్భుతంగా రానిస్తు న్నరని, భారతీయ జనతా పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్త,నాయకునికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా గంకల అప్పారావు మాట్లాడుతూ బీజేపీ పార్టీ అధిష్టానం తన పై నమ్మకం ఉంచి ఉపాధ్యక్ష పదవి కల్పించినందుకు గాను పార్టీ

పటిష్టతకు పాటు పడతానని తెలిపారు.ఈ అవకాశం కల్పించిన మాజీ శాసన సభ్యులు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణు కుమార్ రాజు,విశాఖ బీజేపీ పార్లమెంట్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ మేడపాటి రవీంద్ర కు ధన్యవాదములు తెలిపారు.

# ఆదర్శనీయుడు కోనేరు రామకృష్ణారావు

## గీతం సంతాప సభలో ఉపరాష్ట్రపతి సందేశం



సాగర్‌నగర్ : ఎనిమిది పదుల వయస్సులోను విజ్ఞానాన్ని అందరికీ పంచాలన్న సదుద్దేశ్యంతో గాంధీ తత్వం, భారతీయ తత్వశాస్త్రాలపై నిర్విరామంగా రచనా వ్యాసంగం చేసిన స్వర్గీయ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు జీవితం అధ్యాపకులకు విద్యార్థులకు ఆదర్శనీయమని భారత ఉపరాష్ట్రపతి ఎమ్.వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం తేది:20-12-2021న జరిగిన ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు సంతాప సభలో ఉపరాష్ట్రపతి కార్యాలయం నుంచి వచ్చిన సంతాప సందేశాన్ని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ చదివి వినిపించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంంలో విద్యార్థిగా ఉన్నప్పటి నుంచి తనకు ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావుతో పరిచయం ఉందని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. ఉన్నత విద్యావేత్తగానే కాక మంచి పరిపాలనాధ్యక్షుడుగా ప్రొఫెసర్ రామకృష్ణారావు అన్ని వర్గాల వారికి చేరువ అయ్యారని పేర్కొన్నారు. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు వ్యక్తిత్వం, గాంధీ తత్వం పై ఆయనకు గల తపన ఎంతో ఆకట్టుకుందన్నారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ గాంధీతత్వంపై ప్రపంచ దేశాలలో వరుస సదస్సులు నిర్వహించాలని, విశాఖలోని కైలాసగిరిపై గాంధీ మ్యూజియం ఏర్పాటు చేయాలని ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు తపన పడేవారని పేర్కొన్నారు. గీతం ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణరావు చేసిన కృషి విశ్వవిద్యాలయానికి పేరుప్రఖ్యాతులు తెచ్చిందన్నారు. నన్నయ్య విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ ఎమ్.ముత్యాలనాయుడు మాట్లాడుతూ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు ఉన్నత విద్యారంగానికి చేసిన కృషి మరవలేనిదన్నారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ డైరక్టర్ ప్రొఫెసర్ వి.ఎస్.ఆర్.కె.ప్రసాద్, ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జె.ఎమ్.నాయుడు, శాసన సభ సభ్యుడు వెలగపూడి రామకృష్ణ, ఎ.యు యోగా కేంద్ర డైరక్టర్ ప్రొఫెసర్ నిర్మల, ఎకనామిక్స్ విభాగం విశ్రాంత ప్రొఫెసర్ ప్రసాదరావు తదితరులు ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు తమను ఎంతగానో ప్రభావితం చేసారని తెలిపారు. కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, పలువురు సీనియర్ ప్రొఫెసర్లు, ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యాపకులు, విశ్రాంత ప్రొఫెసర్‌లు, పెద్ద ఎత్తున పాల్గొని ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావుకు నివాళులర్పించారు.

# ఓటిఎస్ ఓ దోపిడి - తెలుగు తమ్ముళ్ళు



మధురవాడ (విజయభాను న్యూస్) : ఓటిఎస్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం దోపిడీ చేస్తుందని తాము కేటాయించిన గృహాలకు రిజిస్ట్రేషన్ ల పేరుతో పేద ప్రజల కడుపు కొడుతుందని తెలుగు తమ్ముళ్ల ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మహా విశాఖ జోన్ 2 పరిధిలోని 5 ,6 ,7 వార్డ్ లోని టిడిపి నాయకులు ఈ మేరకు స్పందనలో జోనల్ కమిషనర్ బి రాము కు వినతి పత్రం అందజేసి అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజలు ఎవ్వరూ ఓటిఎస్ మాయలో పడవద్దు అని నినాదాలు చేశారు అనంతరం తెలుగు తమ్ముళ్ళు మాట్లాడుతూ గతంలో తమ ప్రభుత్వం హౌసింగ్ స్కీం ద్వారా కేటాయించిన గృహాలకు అన్ని హక్కులు కల్పించామని కానీ జగన్ ప్రభుత్వం పేద ప్రజల మెడపై కత్తి పెట్టి వసూళ్లకు పాల్పడుతుందని తక్షణమే ఓటిఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్, గొల్లంగి ఆనందబాబు, మొల్లు లక్ష్మణరావు, అచ్యుతరావు, లోడగల జానకిరామ్, నాగోతి శివాజీ, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ గాడ్గే బాబా వర్ధంతి



గాజువాక (విజయభాను న్యూస్) : వాగ్గేయకారుడు. (రజక) సంత్ గాడ్గే బాబా 65 వ వర్ధంతి సందర్భంగా చాకిరేవు రజక సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు జాగరపు శ్రీను ఆధ్వర్యంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సామాజిక ఉద్యమకారుడు. బ్రిటిష్ కాలం లోనే. గ్రామాల పరిశుభ్రత కోసం పరితపించిన త్యాగ జీవి. తన కీర్తనల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసిన మహోన్నత త్యాగమూర్తి రజక కులానికి చెందిన సంత్ గాడ్గే బాబా అని కొనియాడారు. మహారాష్ట్రలో 23 తేదీ ఫిబ్రవరి 1876 లో పుట్టిన సంత్ గాడ్గే బాబా. అనేక సామాజిక రుగ్మతలు ఎదుర్కొని ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం తన జీవితాంతం పాటుపడ్డారని అన్నారు. రజక కులం లో పుట్టిన కారణంగా అనేక అవమా నాలకు గురి కావలసి వచ్చింది. చిన్ననాటినుండే సామాజిక స్ఫూర్తిని అలవర్చుకున్న సంత్ గాడ్గే బాబా కు నవభారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అంటే అత్యంత ప్రేమాభిమానం. ఆయన బాబా సాహెబ్ కు అత్యంత ప్రీతిపాత్రుడు. బాబా సాహెబ్ మరణాన్ని జీర్ణించుకోలేక బాబా సాహెబ్ పై బెంగతో తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై బాబా సాహెబ్ పరినిర్వాణం చెందిన పదహారు రోజులకే 1956 డిసెంబర్ 20లో మహారాష్ట్ర లోని అమరావతిలో మహా పరి నిర్వాణం చెందారు. విద్యావంతులు. జ్ఞానవంతులు. ధనవంతులు. పట్టణవాసులు చేయలేని.ఎన్నో పనులను సంత్ గాడ్గే బాబా. గ్రామీణ ప్రజల చైతన్యవంతం కోసం చేపట్టిన మహోన్నతుడు. మానవత్వపు మహోన్నత శిఖరాలను అధిరోహించిన సంత్ గాడ్గే బాబా నాటి నుండి నేటి తరం వారికి స్ఫూర్తిదాయకం. వారి యొక్క వర్ధంతిని ఘనంగా జరుపుకుని నివాళులర్పించడం మన తరం వారి కనీస బాధ్యత అని జాగరపు శ్రీను అన్నారు. ఈ కార్య క్రమంలో కింతాడ బుజ్జి,జాగరపు అప్పారావు, తోకాడ అప్పారావు, దత్తు, పి.రఘురాం,తదితరులు పాల్గొన్నారు.

# ఓటిఎస్ ఓ దోపిడి - తెలుగు తమ్ముళ్ళు



మధురవాడ (విజయభాను న్యూస్) : ఓటిఎస్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం దోపిడీ చేస్తుందని తాము కేటాయించిన గృహాలకు రిజిస్ట్రేషన్ ల పేరుతో పేద ప్రజల కడుపు కొడుతుందని తెలుగు తమ్ముళ్ల ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మహా విశాఖ జోన్ 2 పరిధిలోని 5 ,6 ,7 వార్డ్ లోని టిడిపి నాయకులు ఈ మేరకు స్పందనలో జోనల్ కమిషనర్ బి రాము కు వినతి పత్రం అందజేసి అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజలు ఎవ్వరూ ఓటిఎస్ మాయలో పడవద్దు అని నినాదాలు చేశారు అనంతరం తెలుగు తమ్ముళ్ళు మాట్లాడుతూ గతంలో తమ ప్రభుత్వం హౌసింగ్ స్కీం ద్వారా కేటాయించిన గృహాలకు అన్ని హక్కులు కల్పించామని కానీ జగన్ ప్రభుత్వం పేద ప్రజల మెడపై కత్తి పెట్టి వసూళ్లకు పాల్పడుతుందని తక్షణమే ఓటిఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్, గొల్లంగి ఆనందబాబు, మొల్లు లక్ష్మణరావు, అచ్యుతరావు, లోడగల జానకిరామ్, నాగోతి శివాజీ, గోపి తదితరులు పాల్గొన్నారు.




# వైఎస్ఆర్ కప్ ప్రారంభ సంబరానికి సర్వం సిద్ధం

## - ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న టోర్నమెంట్ ఇన్‌చార్జ్ నెడ్‌క్యాప్ ఛైర్మన్ కె.కె.రాజు
## - ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎంపీ విజయసాయిరెడ్డి








అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : ప్రపంచంలోనే అత్యంత పెద్ద టోర్నీగా క్రీడా పండితులు సైతం గుర్తిస్తున్న వైఎస్ ఆర్ కప్ క్రికెట్ మెగా టోర్నమెంటు ప్రారంభోత్సవానికి అక్కయ్యపాలెంలోని పోర్ట్ స్టేడియం సర్వాంగా సందరంగా ముస్తాబయ్యింది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా నేడు (మంగళవారం) ప్రారంభం కానున్న ఈ మెగా టోర్నీ 20 రోజుల పాటు నగరంలో పండగ వాతావరణం సృష్టించనుంది. టోర్నీకి సాంకేతిక సహకారాన్ని అందిస్తున్న ఆంధ్ర యూనివర్శిటీ నిపుణులు బృదం ఓలింపిక్ తరహాలో ప్రారంబోత్సవానికి సన్నాహాలు చేస్తుంది.

యూనివర్శిటీకి సాంకేతిక నిపుణులు పర్యవేక్షణలో స్టేడియంలో ఏర్పాట్లు చకచకా జరిగిపోయాయి. ఒకేసారి 8500 మంది క్రీడాకారులు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ కూర్చునే విధంగా మంగళవారం వలంటీర్లతో రిహార్సల్స్ నిర్వహించారు. మెత్తం 98 వార్డులను ఆరు పూల్స్ గా విభజించి వారు స్టేడియంలో కూర్చునే ప్రదేశాన్ని గుర్తించేందుకు వీలుగా ప్లెక్సీలు ఏర్పాటు చేసారు. స్టేడియంలో స్టేజ్, ఇతర ఏర్పాట్లు ఇప్పటికే పూర్తిచేయడం జరిగింది. మరోవైపు నిర్వహణ బాద్యతలు చేపట్టిన ఉత్తర నియోజక వర్గ సమన్వయ కర్త, నెడ్ క్యాప్ ఛైర్మెన్ కేకేరాజు సోమవారం సాయంత్రం పోర్ట్ స్టేడియం వద్దకు చేరుకొని ఏర్పాట్లు పరిశీలించారు. వలంటీర్లకు సూచనలు, సలహాలు అందించారు. ప్రారంభం రోజున సూపర్ ఓవర్ మ్యాచ్ తో కనువిందు చేయనున్న ఈ మెగా క్రికెట్ టోర్నీ 22 వ తేదీ నుండి పూర్తి స్థాయి మ్యాచ్ లు క్రికెట్ అభిమానులకు అలరించనున్నాయి. మెత్తం 490 టీంలో 18 రోజులు పాటు ఆడేందుకు నగరంలో వివిధ క్రీడాస్థలాలను సిద్దం చేసినట్లు యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యకేషన్ డైరెక్టర్ విజయ్ మోహన్ తెలిపారు. ఏయు మెయిన్ గ్రౌండ్, ఏయు ఇంజనీరింగ్ గ్రౌండ్ ఏ, ఏయు ఇంజనీరింగ్ గ్రౌండ్ బి, ఏయు ఇంజనీరింగ్ గ్రౌండ్ సి, పోర్ట్ స్టేడియం, ఆంధ్ర మెడికల్ కాలేజ్ గ్రౌండ్, ఇందిరా ప్రియదర్శిని గ్రౌండ్, హిందూస్థాన్ షిప్ యార్డ్ గ్రౌండ్, జింక్ గ్రౌండ్, కోరమండల్ క్రికెట్ గ్రౌండ్, కృష్ణ క్రికెట్ గ్రౌండ్ (స్టీల్ ప్రాంట్), అనకాపల్లి ఎన్ టి ఆర్ స్టేడియం, వెల్ ఫేర్ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్ పెందుర్తి, భీమిలి ఫట్ బాల్ స్టేడియం మరియు గాయంత్రి కాలేజ్ గ్రౌండ్, కొమ్మాది లలో మ్యాచ్ లు జరగనున్నాయి.

అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన వైఎస్ ఆర్ కప్ క్రికెట్ టోర్నీ వీక్షించేందుకు గత సంవత్సరం క్రిక్ యాప్ లో ఎకంగా 14 లక్షల మంది రిజిస్టర్ చేసుకున్నారని, ఈ సంవత్సరం అంతకు మించి వీక్షకులు ఉంటారని నిర్వాహకులు భావిస్తున్నారు. రూ 2.5 కోట్ల వ్యయంతో అత్యంత ప్రతిష్టాత్యకంగా నిర్వహిస్తున్న ఈ మెగా క్రికెట్ సంబరం నగరవాసుల్ని సుమారు 20 రోజుల పాటు అలరించనుంది.





విశాఖపట్నం పోర్టు క్రికెట్ స్టేడియం లో వైయస్సార్ క్రికెట్ కప్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు, మిలియన్ శ్రీధర్ రెడ్డి, చింతలపూడి వెంకట్రామయ్య, 14 వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు, అంబటి శైలేష్

# సేవల్లో అలసత్వం వద్దు

## ధాన్యం, ఇతర పంటల కొనుగోళ్లపై సీఎం సమీక్ష



తాడేపల్లి: పంటల కొనుగోళ్లలో ఆర్బీకేలు క్రియాశీల పాత్ర పోషించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన తాడేపల్లి లోని తాన క్యాంపు కార్యాలయంలో ధాన్యం, ఇతర పంటల కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు. కచ్చితంగా రైతుకు కనీస ఎంఎస్‌పీ ధర లభించాల న్నారు. రైతులందరికీ ఎంఎస్‌పీ రావడం అన్నది మన ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఆ దిశగా ఆర్బీకేలు, అధికారులు కృషి చేయాలన్నారు.

ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ రైతులకు సేవలందించడంలో ఎలాంటి అలసత్వం ఉండకూడదు ఎక్కడా కూడా సమాచార లోపం ఉండకూడదు తరచుగా రైతులతో ఇంటరాక్ట్ అవ్వాలి రంగుమారిన, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి గతంలో ఎవ్వరూ ముందుకు వచ్చిన సందర్భాలు లేవు, రైతులకు తోడుగా నిలవడానికి చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఆ ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నాం. ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్ల పాత్ర ఉండకూడదు. కొనుగోలు తర్వాతే మిల్లర్ల పాత్ర ఉండాలి: ధాన్యం నాణ్యతా పరిశీలనలో రైతులు మోసాలకు గురికాకూడదు. ఇతర దేశాలకు నేరుగా ప్రభుత్వంనుంచే ఎగుమతులు చేసేలా చూడాలి, దీనివల్ల రైతులకు మేలు జరుగుతుంది. కొనుగోలు కోసం ఆర్బీకేలో ఐదుగురు సిబ్బంది. ధాన్యం, పంటల కొనుగోలు కోసం ప్రతి ఆర్బీకేలో కూడా కనీసంగా ఐదుగురు సిబ్బంది ఉండాలి, టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఇతర సిబ్బంది ముగ్గురు కచ్చితంగా ఉండాలి ప్రతి ఆర్బీకేలో కూడా కేటగిరీతో సంబంధం లేకుండా ఐదుగురు సిబ్బంది ఉండాలి, వీళ్లే రైతుల దగ్గరకు వెళ్లి.. వారితో ఇంటరాక్ట్ అయ్యి.. కొనుగోలుకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లన్నీ చేయాలి, గన్నీ బ్యాగులు, రవాణా వాహనాలు, అవసరమైన హమాలీలను ఈ ఐదుగరు సిబ్బందే ఏర్పాటు చేయాలి వీటికోసం రైతులు ఇబ్బందులు పడే పరిస్థితులు ఉండకూడదు:

21 రోజులలోగా పేమెంట్స్... ?ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లో వారికి పేమెంట్లు అందేలా తగిన చర్యలు తీసుకోవాలన్న సీఎం దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని పేమెంట్లు ఆలస్యం కాకుండా చూడాలి, అన్ని కొనుగోలు కేంద్రాలు తెరిచారా? లేదా? అన్నదానిపై వచ్చే మూడు నాలుగు రోజుల్లో దృష్టిపెట్టండి. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద సరిపడా సిబ్బంది ఉన్నారా? లేదా? చూడండి. కొనుగోలు ప్రక్రియ జరుగుతున్న తీరుపై పరిశీలన చేయండి. వీటిన్నింటిపైనా మూడు నాలుగు రోజుల్లో దృష్టిపెట్టండి తర్వాత క్షేత్రస్థాయి పర్యటనలు జరిపి దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లండి ఫిర్యాదుల కోసం ఫోన్ నంబర్ పంటల కొనుగోలు సంబంధిత సమస్యలపై ఫిర్యాదులు, విజ్ఞాపనల కోసం ప్రతి ఆర్బీకేలో ఒక నంబర్‌ను పెట్టాలని సీఎం ఆదేశం, ఆ నంబర్‌కు వచ్చే ఫిర్యాదులను సీరియస్‌గా తీసుకోవాలని సీఎం ఆదేశం, క్షేత్రస్థాయి పర్యటనలు జరిపి రైతులు చెప్పే సమస్యలను వినాలని సీఎం ఆదేశం, దీనివల్ల సమస్యల తీవ్రతతో పాటు పరిష్కార మార్గాలు లభిస్తాయన్న సీఎం రైతులతో ఇంటరాక్షన్, నిరంతర చర్చలు అధికారులు జరపాలని సీఎం ఆదేశం జిల్లాల్లో ఉన్న జేసీలనుంచి కూడా పంటలకొనుగోలుపై నిరంతర ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్న సీఎం

సీసీఆర్సీ కార్డ్స్‌పై మరింత అవగాహన

సీసీఆర్సీ కార్డ్స్ ( క్రాప్ కల్టివేటర్ రైట్స్ కార్డ్స్)లపై అవగాహన నిరంతరం కల్పించాలన్న సీసీఆర్సీ కార్డ్స్ వల్ల రైతుల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదన్న విషయాన్ని వారికి చెప్పాలి.

# ఏపీలో మరో భారీ ప్రాజెక్ట్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో భారీ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేసేందుకు శ్రీ సిమెంట్ మేనేజ్‌మెంట్ టీమ్ ముందుకొచ్చింది. గుంటూరు జిల్లా దాచేపల్లి మండలంలోని పెదగార్లపాడులో ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు శ్రీ సిమెంట్ సంస్థ నిర్ణయించింది.


ఈ మేరకు శ్రీ సిమెంట్ టీమ్ ఎండీ హెచ్ ఎం. బంగూర్, జేఎండీ ప్రశాంత్ బంగూర్‌లు సోమవారం సీఎం వైఎస్ జగన్ కలిసి దీని గురించి చర్చించారు.

ఏపీలో నూతన పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం, పారిశ్రామిక వర్గాలకు ఇస్తున్న ప్రోత్సాహకాలపై శ్రీ సిమెంట్ మేనేజ్‌మెంట్ టీమ్‌తో సీఎం జగన్ చర్చించారు. ఏపీలో శ్రీ సిమెంట్ గ్రూప్ నుంచి ఇది తొలి ప్రాజెక్టు. కాగా, రూ. 1500 కోట్లతో గ్రీన్ ఫీల్డ్ సిమెంట్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించింది.



# కోవిడ్‌తో కాకినాడ - శ్రీకాకుళం గ్యాస్ పైప్ లైన్ పనుల్లో జాప్యం

## - రాజ్యసభలో వి.విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



న్యూఢిల్లీ ( విజయభాను న్యూస్) : కోవిడ్ మహమ్మారితోపాటు వర్షాల కారణంగా కాకినాడ-విశాఖపట్నం-శ్రీకాకుళం గ్యాస్ పైప్ లైన్ (కేఎస్‌పీఎల్) నిర్మాణ పనుల్లో జాప్యం జరిగినట్లు పెట్రోలియం శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తెలి తెలిపారు. రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. కాకినాడ-వైజాగ్-శ్రీకాకుళం మధ్య సహజవాయువు పైప్ లైన్ నిర్మాణానికి పెట్రోలియం, నాచురల్ గ్యాస్ రెగ్యులేటరీ బోర్డు (పీఎన్జీఆర్‌బీ) 2014 జూలై 16న ఆంధ్రప్రదేశ్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్‌ను అనుమతించినట్లు మంత్రి చెప్పారు. కేఎస్‌పీఎల్ పైప్ లైన్ ప్రాజెక్ట్‌లోని కాకినాడ-వైజాగ్ సెక్షన్‌ను 2021 జూన్ 30 నాటికి, వైజాగ్-శ్రీకాకుళం సెక్షన్‌ను 2022 జూన్ 30 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

అయితే కోవిడ్ మహమ్మారి విజృంభణ, ఎడతెరిపిలేని వర్షాల కారణంగా పైప్ లైన్ నిర్మాణ పనుల్లో జాప్యం జరిగింది. దీంతో కాకినాడు-వైజాగ్ సెక్షన్ నిర్మాణ గడువును 2022 సెప్టెంబర్ 30, వైజాగ్-కాకినాడ సెక్షన్ గడువును 2023 సెప్టెంబర్ 30 వరకు పొడిగించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ పీఎన్‌జీఆర్‌బీని కోరినట్లు మంత్రి వెల్లడించారు.

### జల శక్తి అభియాన్ కింద ఏపీలో 9 జిల్లాల ఎంపిక

దేశంలో నీటి కొరతను ఎదుర్కొంటున్న 256 జిల్లాల్లో జల సంరక్షణ, జల వనరుల నిర్వహణను ప్రోత్సహించేందుకు 2019లో ప్రారంభించిన జల శక్తి అభియాన్ (జేఎస్‌ఏ) కింద ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, చిత్తూరు, గుంటూరు, కృష్ణా, కర్నూలు, ప్రకాశం, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి, వైఎస్సార్ కడప జిల్లాలను ఎంపిక చేసినట్లు జల శక్తి శాఖ సహాయ మంత్రి బిశ్వేశ్వర్ తుడు సోమవారం రాజ్యసభలో వెల్లడించారు. వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ జేఎస్‌ఏ కింద చేపట్టే కార్యక్రమాల్లో కేంద్ర ప్రభుత్వ అధికారులు, భూగర్భజల నిపుణులు, శాస్త్రవేత్తలు ఆయా రాష్ట్ర, జిల్లాల అధికారులతో కలిసి పనిచేస్తారని వివరించారు. వర్షాన్ని వడిసి పట్టాలి అనే నినాదంతో ప్రారంభించిన జల శక్తి అభియాన్‌లో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వర్షపు నీటిని వడిసి పట్టేందుకు అవసరమైన నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది. ప్రజల భాగస్వామ్యంతో కొనసాగే ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా 2021 మార్చి నుంచి నవంబర్ వరకు వర్షాలకు ముందు, వర్షాకాలంలోను అనేక కార్యకలాపాలు నిర్వహించినట్లు మంత్రి తెలిపారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com